

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 22, నవంబర్ 2024 | 16 పేజీలు


## మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి




కేంద్ర సహాయ మంత్రి జయంతి భాయ్ బాంబునియా

16లో..




# గిరిజన గూడాల అభివృద్ధిపై ఎందుకీ వివక్ష.?

2 లో..

ఏళ్లు గడుస్తున్న ఐటీడీఏ పరిధిలో

కానరాని గిరిజనులలో అభివృద్ధి...?

పాలకుల పాపం... గిరిజనుల పాలిట శాపంగా మారుతుందా...?

కాగితాలకి పరిమితమైన అభివృద్ధి పై తిరగబడ్డ గిరిజనం..

ప్రభుత్వం గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని సమగ్ర కుటుంబ సర్వే నిలిపివేసిన ఐలపూర్ గ్రామస్తులు.

ఐలాపూర్ కు రోడ్డు,పలు సమస్యలు పరిష్కరిస్తాం సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండన్న ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా.

పిఓ హామీతో సర్వేకి సహకరిస్తున్న ప్రజలు...

2 లో..

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త:**

అదొక మారుమూల ఏజెన్సీ కుగ్రామం. ఈ గ్రామం పేరు ఐలాపూర్. 70 గిరిజన కుటుంబాలు ఉన్న ఈ గ్రామం లో అభివృద్ధి ఆనవాళ్లు ఎక్కడ చూసిన కానరావు. 77 ఏళ్ల కాలం లో ఈ గిరిజన గ్రామాన్ని పట్టించుకున్న పాలకులు లేరు అంటే అతిశయోక్తి కలగక మానదు. సంక్షేమ పథకాలు ఈ గ్రామాన్ని దరి చేరలేదు. ఇక విద్య వైద్యం మాట దేవుడు ఎరుగును. ఇప్పటివరకు పాలకులు పట్టించుకోని ఈ కుగ్రామం ఉన్నట్టుండి ఒక్కసారిగా రాష్ట్రం లో నే పెను సంచలనం గా మారింది. రాష్ట్రం లోనే సంచలనం గా మారిన ఈ గిరిజన గ్రామం గురించి ప్రత్యేక వార్త కథనం.. ఏటూరునాగారంలో ఆదివాసీలను సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడడానికి ఏర్పడ్డ ఐటీడీఏ అర్థ శతాబ్దానికి రెండు అడుగుల దూరంలో ఉన్నది. సమీప గిరిజన గూడేలలో చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం.గిరిజన గూడేల అభివృద్ధి కొరకు వస్తున్న వందల కోట్ల రూపాయల నిధులు ఐటిడిఏ అధికారుల సహకారంతోనే పక్కదారి పడుతున్నాయనే గిరిజన సంఘాల వాదనకు సమాధానం చెప్పే నాధుడే లేడు.

# ఏసీబీ వలలో చిక్కిన అవినీతి అధికారిణి

## రూ.20వేల లంచంతో పట్టుబడ్డ సీనియర్ డ్రాఫ్ట్‌మాన్ జ్యోతిశర్మబాయి



**మహబూబాబాద్,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టరెట్‌లోని జిల్లా సర్వే, భూరికార్డుల అధికారి కార్యాలయంలో సీనియర్ డ్రాఫ్ట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న జ్యోతిశర్మబాయి గురువారం ఏసీబీ వలలో చిక్కింది. ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం వరంగల్‌కు చెందిన వ్యక్తి గత నెల 28న జిల్లాలోని గుడ్రాతిమడుగు గ్రామంలో భూమిని కొనుగోలు చేశారు.అట్టి భూమి సర్వే నెంబర్‌పై ఏమైనా వివాదాలు ఉన్నాయా అని తెలుసుకోవడానికి సీనియర్ డ్రాఫ్ట్‌మెన్‌ను కలిసి టిపన్‌కు రూ. 5వేలు చెల్లించాడు.

2 లో..

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు

### జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త, రేగొండ :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామంలోని రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

8లో..

# పోలీస్ ప్రజాసేవకు అంకితం కావాలి..

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హన్మకొండ బ్యూరో , ప్రభాత వార్త:** పోలీసులు శాంతి భద్రతల పరిరక్షిస్తూ, పోలీస్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం ప్రజల సేవకు అంకితం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పిలుపునిచ్చారు. తోమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళ (సివిల్) పాసింగ్ అవుట్ పరేడ్‌ను(దీక్షాంత్ పరేడ్) గురువారం మడికొండలోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

16లో..

# గిరిజన గూడాల అభివృద్ధిపై ఎందుకీ వివక్ష...?

మొదటిపేజీ తరువాయి

నాడు స్వాతంత్ర పోరు బాటలో బ్రిటిష్ వారిపై కత్తులు దూసి ముందుకు నడిచిన గిరిజన సైన్యాలు నేటి ఆధునిక ప్రపంచంలో కనీస మౌలిక వసతులకు నోచుకోలేక ప్రభుత్వంపై తిరుగుబావుటా ఎగరవేసిన సందర్భం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరాకటంలో పడేసినట్లయింది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఓ కుగ్రామం అయిన ఐలాపూర్ గ్రామస్తులు బహిష్కరించిన సంఘటనతో జిల్లా అధికార యంత్రాంగం కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఎన్నో మార్లు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఐటీడీఏ ఏర్పడి ఏళ్లు గడుస్తున్న ఐటిడిఏ కి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఐలాపూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక పోవడం ఐటీడీఏ అధికారులకు ఆదివాసీల అభివృద్ధి పైన ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. చుట్టూ వాగు వంకలతో నిత్యం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూన్న ఆ గ్రామ ప్రజలకు వర్షాకాలం వస్తే బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతాయి. అక్కడి ఆదివాసీ ప్రజలు సీజనల్ వ్యాధులతో సహవాసం చేస్తూ దేవుడి పైన భారం వేసి బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పట్టుకొని కాలం గడుపుతారు. వర్షాకాలం ముగిసే వరకు బ్రతికితే చాలు అన్నట్లు మొక్కరాని దేవుండ్లకు మొక్కుతూ నాటు వైద్యంతో కాలం వెళ్ళ దిస్తారు. నేడు కంప్యూటర్ యుగంలో మనము ఉన్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అడివిలో నివసించే ఆదివాసీల బ్రతుకులు మాత్రం మారడం లేదు. వారి సమస్యలను పట్టించుకునే నాధులే కరువైయ్యారు. పేరుకే ఐటీడీఏకి ఎన్నో కోట్ల రూపాయలు వస్తున్నా రిమోట్ ఏరియా లో ఉన్న గ్రామాల గురించి అభివృద్ధి గురించి పట్టించుకోరు. ఏళ్ళు గడుస్తున్న మా బ్రతుకులకు దారి దొరుకుతుందా అని ఎదురు చూసి చూసి అలసి పోయారు. అలసిపోయిన ఆ బ్రతుకుల్లో నైరాష్యం అలుముకుందే తప్ప అభివృద్ధి జరగలేదు . వందలసార్లు ఐటీడీఏ చుట్టూ తిరిగి తిరిగి మొరపెట్టుకొని చేసేదేమిలేక మా బ్రతుకులు ఇంతే అని కృంగి, కృషించిపోయిన జీవితాలు అక్కడి ప్రజలవి. వారి తిరుగుబాటుతో మెలుకున్న ప్రభుత్వాలు వారిని ఓట్ల వేసే యంత్రాలుగా చూడకుండా వారు పడుతున్న పాట్లు కూడా చూడాలని గిరిజనులు కోరుతున్నారు. వాస్తవానికి 5 వ షెడ్యూల్డ్ ఏరియా మొత్తం ఈ రాష్ట్ర గవర్నర్ పాలనలో ఉంటుంది. కానీ ఎందరో గవర్నర్ లు మారిన ఆదివాసీల పరిపాలన నా అధీనంలో ఉందా అనే కనీస పరిశీలన కూడా చేయలేదు. ఏజెన్సీ ప్రాంత పరిధిలో ఉన్న ఒక్క ఐలాపూర్ గ్రామమే కాకుండా మరెన్నో గూడేలు కనీస మౌలిక వసతులు లేక అల్లాడుతున్నారు. ఈ క్రమంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బహిష్కరించి, తమ సమస్యలపై నిక్కచ్చిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఐలాపూర్ గ్రామస్తులకి ఐటీడీఏ పీవో ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేరుతాయో కాలమే సమాధానం చెప్పాలి. గడచిన 10 సంవత్సరాలుగా తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేయలేదనే ఆరోపణలు గతంలో ఉన్నాయి. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్ష బిఆర్ఎస్ , బిజెపి పార్టీలు ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకునపెట్టే అంశంగా ఉంది. అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో ఏళ్ల తరబడి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న ఐలాపూర్ లాంటి ఎన్నో గ్రామాలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆ మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పన దిశగా ముందడుగు వేస్తే... గిరిజన గ్రామాల్లో వెలుగును నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. గూడేలలో నెలకొన్న అనేక సమస్యలపై ఈ ప్రభుత్వం దృష్టి సారిస్తే ఆదివాసుల మనసులు గెలుచుకున్నట్టే...





## నగరంలో ఆగని నిషేధిత గుట్కా అక్రమ రవాణా

నిషేధిత గుట్కా గోడౌన్ పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

సుమారు 3,72,000/ విలువ గల సరుకు స్వాధీనం



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :

వరంగల్ నగరంలో నిషేధిత గుట్కా అక్రమ రవాణా తో పాటు క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గతంలో నిషేధిత గుట్కా అక్రమ రవాణా తోపాటు క్రయవిక్రయాలపై వార్త పత్రికలో వచ్చిన కథనాల ఆధారంగా టాస్క్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగి అనుమతుల పేరిట నిషేధిత గుట్కా అక్రమ రవాణా క్రయ విక్రయాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేసి నిషేధిత గుట్కా నిల్వ చేసి అమ్మకాలు జరుగుతున్న వారి పై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. అయినా స్థానిక నాయకులు కొందరు అధికారుల అండదండలతో గ్రూపుగా ఏర్పడి జోరుగా విక్రయాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గుట్కా అక్రమ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు వరంగల్‌లోని పిన్నవారి వీధిలో వ్యాపారిగా చలామణి అవుతూ గత కొంతకాలంగా నిందితుడు గబ్బర్‌సింగ్ అక్రమంగా విక్రయిస్తున్న పిన్నవారి వీధిలో ఉన్న కృష్ణమూర్తి గోడౌన్ పై టాస్క్‌ఫోర్స్ బృందం మెరుపు దాడి చేసింది. ఈ దాడుల్లో గోడౌన్‌లో నిల్వ ఉన్న గుట్కా సరుకు మొత్తం 3,72,000/ విలువ గల సరుకును స్వాధీనం చేసుకున్నారు. దాడి అనంతరం స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం మట్టెవాడ పోలీసులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పిహెచ్‌ఎస్‌లో చెకుముఖి టాలెంట్ టెస్ట్

పర్వతగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా బైరి తిరుపతి, మెంబర్లుగా సలుగు రవీందర్, మహంకాళి రామస్వామి, జిల్లా పరిశీలకులుగా పాక శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ పట్ల మక్కువను పెంచడానికి చెకుమఖి పోటీలు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. 8, 9, 10వ తరగతుల నుండి ఒక్కో విద్యార్థి చొప్పున ఒక గ్రూపుగా పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల(జమాల్‌పురం) లయోలా హైస్కూల్ పర్వతగిరి, జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలు మండల స్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి



ఎంపిక చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి ఇంచార్జి హెడ్మాస్టర్ కే.శ్రీధర్, చింతనెక్కొండ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎస్. అంజయ్య, పీడీ అనిల్‌కుమార్, ఎంమ్మార్సి స్టాఫ్ గారే జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల జిల్లా కమిటీ మెంబరుగా మారిపాక అరుణ్


ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలము లోని సూరారం గ్రామనికి చెందిన మారుపాక అరుణ్ ను ఎం అర్ పి ఎస్ జిల్లా కమిటీ మెంబరుగ ఆదేశాలు జారీ చేస్తూ ఎం అర్ పీస్ రాష్ట్ర అధ్యక్షులు మెడీ పాపయ్య వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర అద్యక్షులు సాతురి వెంకన్నమాధిగా ఈ సంధర్భంగా మీడియాకు తెలిపారు ఈ సంధర్భంగా అరుణ్ మాట్లాడుతూ మాదిగ హక్కుల కోసం గ్రామ గ్రామన ఉద్యమాలు చేపట్టి చైతన్యం తీసుకవస్థాని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వికలాంగులు తదితరులు పాల్గొన్నారు..

## ఏసీబీ వలలో చిక్కిన అవినీతి అధికారిణి

మొదటిపేజీ తరువాయి



ఈ నెల 12న మరల సదరు అధికారిణి కలసి వివరాలు అడుగగా మరో 20వేలు ఇస్తే వివరాలు తెలుపుతామని చెప్పడంతో సదరు వ్యక్తి లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక వరంగల్ ఏసీబీని ఆశ్రయించాడని తెలిపారు. గురువారం సదరు అధికారిణి రూ.20వేలు లంచడం తీసుకుంటుండగా రెడ్‌హండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. ఆమెను వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకోకుండా పనులు చేయాలని సూచించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 సమాచారం ఇవ్వాలని ఏసీబీ డిఎస్పి తెలిపారు. ఆయన వెంట సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఖమ్మం నవంబర్ 21, ప్రభాత వార్త:

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి 10ఏండ్ల పాటు గొప్పగా అభివృద్ధి చేసిన మహావృక్షం వంటి కేసీఆర్ గారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతులపై ప్రభుత్వ దమననీతిని, దౌర్జన్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఖమ్మంలో గురువారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించింది. పెవిలియన్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలో బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన మహిళలు నల్లకండువాలు, బ్యాడ్జీలు ధరించి, కాగడాలు చేబూని మయూరి సెంటర్, పాత బస్టాండ్, వైరా రోడ్డు మీదుగా జెడ్పీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగారు. ఈ ర్యాలీలో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి నడిచారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులపై పోలీసుల చేత దాడులు చేయించడాన్ని, దమనకాండకు పాల్పడాన్ని జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు. రేవంత్ రెడ్డిపై కొడంగల్ నుంచే తిరుగుబాటు మొదలైందని, రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. లగచర్ల రైతులపై బనాయించిన కేసుల్ని వెంటనే ఎత్తేయాలని, జైళ్లలో ఉన్న వాళ్లను విడుదల చేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, రాకేష్ రెడ్డి, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, శీలంశెట్టి వీరభద్రం, బొమ్మెర రాంమూర్తి, తోట వీరభద్రం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ పొడుగుతా గులాబీ కండువా లు ధరించిన, జెండాలు చేతబట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టెంట్ హౌస్ దగ్ధం

**-రూ.20లక్షల ఆస్తి నష్టం**

*చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టెంట్ హౌస్ సామాగ్రి దగ్ధం భారీగా ఆస్థి నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామ శివారు మామిళ్లపల్లెలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు లా ఉన్నాయి పల్లెకు చెందిన పోతరాజు కొమురయ్య గొర్రెలను మేపుతుంటాడన్నారు. అతని కుమారుడు మహేషన వ్యవసాయంతో పాటు టెంట్ హౌస్ నడిపిస్తున్నాడన్నారు.

-సామాగ్రి పూర్తిగా దగ్ధం....: కాగా రోజు మాదిరిగానే బుధవారం పడుకున్నాక అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూటివ్ జరుగుతుందన్నారు. పదెదన హాలులో ఉన్నటువంటి టెంట్ సామాగ్రి మంటల్లో పూర్తిగా కాలిపోయిందన్నారు. అంతేగాక మంటలకు భవనం సైతం ద్వంసమైందన్నారు. కాగా సామాగ్రితో పాటు ఇల్లు దెబ్బ తినడంతో సుమారు 20లక్షల ఆస్థి నష్టం జరిగిందన్నారు.



-కన్నీరు పెట్టుకున్న కుటుంబ సభ్యులు....: కాగా అన్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి లక్షల రూపాయల నష్టం వాటిల్లడంతో కుటుంబం కన్నీటి పర్యాంతమయ్యారు. మూలినే నక్కపై తాటిపడ్డ చందం లాగా ఇంటి యజమాని కొమురయ్య ఆరోగ్యం బాగోలేక హనుమకొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో ఇంట్లో తల్లి కూతురు మాత్రమే ఉన్నారు. జరిగిన ప్రమాదంపై బాధితుడు మహేష్ పోలీసు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## మత్స్యకారుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

*దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త*



మత్స్యకారుల హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం సైనికుడిలా కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని రేకంపల్లి, వెంకటాపురం గ్రామంల్లో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలన్నారు. గ్రామాల్లో మత్స్యకారులకు ఆర్థిక అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అనంతరం యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి వ్యవస్థాపకుడు ఆధ్వర్యంలో గోనె సంచులను అందజేశారు. హక్కుల సాధన కోసం నిరంతరం మత్స్యకారులు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు తాళ్ల నర్సయ్య, కార్యదర్శి పెసరు గంగాధర్, ముదిరాజ్ కుల పెద్దలు, సాంబయ్య, తౌటి రవి, నీరటి సాంబయ్య, సుధాకర్, మత్స్యశాఖ ఉపాధ్యక్షులు తుమ్మనబోయిన నర్సింహస్వామి, డైరెక్టర్లు కుమారస్వామి, శానబోయిన నర్సింహస్వామి, తుమ్మనబోయిన రాజేందర్, రాంబాబు, భూషణం, కీసరి కుమారస్వామి, రమేష్, దేవేందర్, మత్స్యల సాంబమూర్తి, నైనబోయిన రవి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో మత్స్యకార్మికుల దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో సంఘం అధ్యక్షులు చింతకాయల నరేందర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేయగా ఇందులో వరంగంటి సంతోష్, మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు, కుల పెద్దలు హంస మహేందర్, హంస నరేష్, ముత్యం రాజు, లక్క కుమారస్వామి, చింతకాయల నర్సయ్య, మేకల అరుణ్, లక్క రాజు పాల్గొన్నారు.

**లింగగిరిలో....:** మండలంలోని లింగగిరి గ్రామంలో ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలు ముదిరాజ్ మహాసభ ఆవిర్భవ వేడుకలు నిర్వహించారు. గ్రామ సొసైటి అధ్యక్షుడు సాదబోయిన రాజు జెండావిష్కరణ చేపట్టారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు విజయరామరాజు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు ఐక్యతను చాటుకోవాలన్నారు. న్యాయపరమైన డిమాండ్లు హక్కుల సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, తాడెం రామచంద్రు, అశోక్, కర్నాల రాములు, మెడబోయిన సదయ్య, బొందయ్య, దాసరి అశోక్, వేణుకుమార్, విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుండే శాస్త్రీయ విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకోవాలి

**-జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి**

*చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త*



విద్యార్థులు బాల్యం నుండే శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు మోతె ఇంద్రసేనారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చకుముకి వేడుకల్లో భాగంగా చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టాలెంట్ టెస్టు పోటీలు నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి హెచ్ఎం కిషోర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సాంకేతిక విప్లవం అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో విద్యార్థులు పోటిపడాలన్నారు. అనాధి కాలం నుండి వస్తున్న మూడనమ్మకాలు, సాంఘీక దురాచారాలను పక్కన పెట్టాలన్నారు. అలాగే పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థలను కూల్‌డ్రింక్స్ వంటివి వాడవద్దన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన సిహెచ్ సౌమ్య, ఆనంది, అక్షిత్(చెన్నారావుపేట హైస్కూల్), అలాగే శన్ముక్‌ప్రియ, కీర్తన, వర్ష(తెలంగాణ గురుకులం), జశ్వంత్, అనుజ్, శశాంక్(సిద్దార్థ గురుకులం) గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం రవీందర్‌రెడ్డి, మండల కన్వీనర్ అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, లావణ్య, రామకృష్ణ, విజయ్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 24వ మండల పూజలో మహాన్నదానం

*నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త*

స్థానిక ధర్మశాస్త్రఅయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్త ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమామాలను గురువారం నిర్వహించారు. 24మ మండల పూజ 8వ కార్యక్రమంలో భాగంగా మహాన్నదానం నిర్వహించారు. అన్నదాంలో దాతలుగా వనమాల చంద్రప్రకాష్- కవిత పెళ్లి రోజు అమెరికా నివాసితులు శ్రీరామేశ్వరయ్య అల్లుడు కూతురు దొడ్డ రమేష్ రమాదేవి జన్మదినం సందర్భంగా, పోలపల్లి రాహుల్- రూప పెళ్లి రోజు, తంగళ్లపల్లి సంపత్‌కుమార్- తిరుమలదేవి దంపతుల కుమార్తె వైష్ణవి జన్మదినం సందర్భంగా ఆలయ అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, శ్రీరాం కిరణ్, బండారుపల్లి చంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, శ్రీరాముల కార్తిక్, భరత్‌స్వామి, కాట రఘుస్వామి, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, స్వామి బేతం అఖిల్‌స్వామిలతో పాటు ఆలయ గురుస్వాములు, అర్చకులు, గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, మాలదార స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## భూవివాదంలో ఓడీసీఎంఎస్ చైర్మన్‌పై కేసు నమోదు: సీఐ రమణమూర్తి

*నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త*

నర్సంపేటకు చెందిన ప్రముఖ ఓంశ్రీసాయిరియల్‌ఎస్టేట్ వ్యాపారి ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్‌తో పాటు మరో ఆరుగురిపై భూ వివాదంలో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక సిఐ రమణమూర్తి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం రామస్వామినాయక్ 2016వ సంవత్సరంలో పట్టణంలో సర్వే నెంబర్ 204, 201, 200 రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో అక్రమ వెంచర్ చేసి ప్లాట్లు విక్రయించాడు. కాగా ఈ సర్వే నెంబర్లను ఆనుకొని వేల్పుల కృష్ణ అనే వ్యక్తికి 14 గుంటల భూమి ఉంది. అయితే రామస్వామి ఈ 14 గుంటల భూమి కూడా ఆక్రమించుకొని ప్లాట్లు పెట్టి విక్రయించాడు. బాధితుడు వేల్పుల కృష్ణ పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాడు. న్యాయం కోసం కోర్టుకు సైతం వెల్లాడని తెలిపారు. రెవిన్యూ అధికారులు సర్వే చేసి రామస్వామినాయక్‌కు చెందిన భూమిని గుర్తించి హద్దులు పాతారు. అదేవిధంగా వేల్పుల కృష్ణకు చెందిన 14 గుంటల భూమిని సైతం గుర్తించి హద్దులు పాతారు. అయినప్పటికి రామస్వామినాయక్ ఇట్టి 14 గుంటల భూమిని సవరణ పేరుతో తన వెంచర్‌లో ఉన్న సర్వే భూమికి మార్పు చేసి సబ్ రిజిస్టర్‌ను సైతం తప్పుదోవ పట్టించి రిజిస్ట్రేషన్ చేయించాడు. దీంతో వేల్పుల కృష్ణ ఫిర్యాదు మేరకు అట్టి భూమికి సంబంధించిన డాక్యుమెంట్ పరిశీలించగా రామస్వామినాయక్ భూమి ఆక్రమణతో పాటు సబ్ రిజిస్టర్‌ను కూడా తప్పుదోవ పట్టించినట్లు తమ వెంచర్లో తేలిందని దీంతో రామస్వామినాయక్‌తో పాటు ఎర్రబెల్లి కాంతారావు, పుట్టపాక సుధాకర్, మూడు రమేష్, ములుకపూరి కార్తిక్, తుడికొండ ప్రభాకర్, పెండ్యాల మునేందర్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని మాదన్నపేట గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి, ఎన్ఆర్ఐ రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు జినుకుల కొమ్మాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నింపిన చరిత్ర తెలంగాణ ముదిరాజ్ మహాసభకి మాత్రమే ఉందన్నారు. 78 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో 68 సంవత్సరాల చరిత్ర ఒక రకంగా ఉంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ ముదిరాజ్ మహాసభ సాధించినటువంటి విజయాన్ని కూడా ఒక వైపు నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదన్నపేట మత్స్యకార్మిక సహకార సంఘం అధ్యక్షులు మారపాక నర్సయ్య, డైరెక్టర్ పాండవుల సంపత్, మనగాని కుమారస్వామి, దండు రామ్‌రాజ్, జినుకుల నర్సయ్య, గౌరవ అధ్యక్షులు దండు రవి,, పిఎసిఎస్ డైరెక్టర్ పెసరు సామ్రాజ్యం, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

*ఖానాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తెలంగాణ రైతులకు షాపంగా మారిందని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్యలు అన్నారు. మండలంలోని బుదరావుపేట గ్రామంలో గురువారం వరి ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇన్ని రోజులు అవుతున్నా ఎందుకు కాంటాలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. అసలు ఈ సంవత్సరం దిగుబడి లేక రైతులు ఆందోళన చెందుతుంటే కాంటాలు కాక వడ్లు బాగా ఆరిపోయి తూకానికి కూడా రాకుండా చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఆర్భాటమే తప్పా ఒక్క కాంటా కూడా జరుగలేదని అన్నారు. సన్నవడ్లకు బోనస్ పెంచుతూ బోగస్ మాటలు మాట్లాడుతూ రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముమ్మరంగా వరి ధాన్యం కొనుగోలు చేయకుంటే రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని అన్నారు. ఇప్పటికే రైతు బందు లేకుండా రైతులను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్, రమేష్, సోమయ్య, పద్మావతి, వెంకన్న, సొసైటి డైరెక్టర్ అశోక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## రెడ్డి గాండ్ల కులస్థులను బీసీలుగా పరిగణించవద్దు

**తెలంగాణ రాష్ట్ర బీసీ డెడికేటెడ్ కమీషన్**

**ఛైర్మెన్‌కు విన్నవించిన బీసీ కులసంఘాల నాయకులు**

*కాటారం, నవంబర్ 21, ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి గాండ్ల కులస్థులను బీసీలుగా గుర్తించవద్దని కాటారం డివిజన్ లోని బిసి కులసంఘాల నాయకులు తెలంగాణ వెనుకబడిన తరగతుల డేడికేటెడ్ కమీషన్ ఛైర్మెన్ బూసాని వెంకటేశ్వర్లకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం లో స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్గొనే అంశంలో డేడికేటెడ్ కమీషన్ బహిరంగ విచారణ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హన్మకొండ కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో అఖిల గాండ్ల సంక్షేమ సంఘం కాటా రం డివిజన్ అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు మాట్లా డుతూ.. రెడ్డి గాండ్ల కులస్తులకు గతంలో జారీ చేసిన తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని బీసీలుగా గుర్తించరాదని, మా ప్రాంతంలో ఉన్న అన్ని బిసి కులాలకు న్యాయం చేయాలని విన్నపిం చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, సముద్రాల తిరుపతి, విజయగిరి సమ్మయ్య, ముక్కెర వినోద్ గౌడ్, వెన్నంపల్లి మహేష్ తదిత రులు పాల్గొన్నారు.

## మండలస్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలు

*తరిగొప్పుల, నవంబరు 21 ప్రభాతవార్త :*



స్థానిక జడ్పీ పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్‌పరీక్షలు గురువారం నిర్వహిం చారు. ఈసందర్భంగా రవీందరన మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ప్రావీణ్యతను పెంచడానికి, ఆసక్తి కలిగించడానికి, సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి, పరిశీలన శక్తిని అందించడానికి, భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా జనవిజ్ఞాన వేదిక మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలస్థాయిలో ప్రతిభ చూపిన ఆయా విభాగాలలో ప్రథమ స్థానంలోనిలిచిన విద్యార్థిని విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మాట్లాడారు. ఈనెల 28న జనగామలో జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్‌టెస్ట్‌కు హాజరవుతారని తెలిపారు. అనంతరం జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బుక్స్ బహుమతిగా అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్నాద్, ఖాదర్‌పాషా శోభారాణి, మధు, రమేష్, భాస్కర్, జోసఫ్, యూసుఫ్‌పాషా, పద్మ, శ్రీనివాస్, నాగరాణి, కవిత, అనిత, శ్రీనివాస్, సుమలత, కుమారస్వామి, జంగబాబు, సురేందర్ పాల్గొన్నారు.

## క్షయవ్యాది రహిత మండలంగా తీర్చిదిద్దాలి

*మరిపెడ,నవంబర్21,ప్రభాతవార్త:*

మరిపెడ మండలాన్ని క్షయవ్యాది రహిత మండలంగా తీర్చిదిద్దాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో గత 15రోజులుగా దగ్గు, జ్వరం ఉన్న 45మంది శాంపిల్స్ స్వీకరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ క్షయవ్యాదికి గురైన వారికి ఆరు నెలల పాటు ఉచిత మందులతో పాటు రూ.500పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షయవ్యాది నివారణకై బిసిజి వ్యాక్సిన్‌కై ఇంటింటా సర్వే చేయడం జరిగిందన్నారు. సూపర్‌వైజర్ సుదర్శన్, అచార్యులు, అనిత, రవికుమార్, నర్సయ్య, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాధంలో ఇద్దరు యువకుల దుర్మరణం

*కురవి,నవంబర్21,ప్రభాతవార్త:*



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న టిప్పర్‌న్ ఢీకొని ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని సుదనపల్లి గ్రామానికి చెందిన విశాల్(22), కుమారస్వామి(19)లు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని సినిమా టాకీస్‌లో పనిచేస్తున్నారు. ఇదేక్రమంలో బుధవారం రాత్రి తమ పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో మండలంలోని అయ్యగారిపల్లి వద్ద ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న కురవి పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**-మృతుల కుటుంబాలకు పరామర్శ:** కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాధంలో మరణించడంతో విషయం తెలుసిన మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లు జిల్లా ఆసుపత్రికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరరోసా కల్పించారు.

## ముదిరాజ్ జెండా ఆవిష్కరణ

*తరిగొప్పుల, నవంబరు 21 ప్రభాతవార్త :*



తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు సుంకరి నరసింహులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా సుంకరి నరసింహులు మాట్లాడుతూ టీఎంఎంఎస్ అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ నేతృత్వంలో ముదిరాజ్ జాతిని ఏకతాటిపైకి తీసుకరావడానికి కృషిచేస్తూ ఏర్పాటు చేసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్‌లకు శుభాకాంక్షలు తెలియచేశారు. ముదిరాజులను బీసీడీ నుంచి ఏలోకి మార్చాలని, కార్పోరేషన్‌కు వేయికోట్లు కేటాయించి అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పెద్ద దండబోయిన రాములు, మాజీ ఎంపీటీసీ చిలువేరు సంపత్, అబ్దుల్‌నాగారం మాజీ ఉపసర్పంచ్ బాషబోయిన రాజు, సుంకరి కరుణాకర్, సంపత్ వెంకటయ్య రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**పేదలకు భరోసా సిఎం సహాయనిధి**

*మరిపెడ,నవంబర్21,ప్రభాతవార్త:*

పేద, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా యువజన నాయకులు జర్పుల విజయ్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఉమ్మడి వీరారం, బాల్యతండా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సహాయనిధి చెక్కులను డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డిల ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర నవీన్, మహేష్‌నాయక్, బావ్‌సింగ్, సోమనాయక్, సురేష్, నరేష్, గోపి, శ్రీను, హరిసింగ్, రామన్న, రామచంద్రు, వెంకన్న, పీరయ్య, సిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్‌టెస్ట్‌కు నాలుగు టీంలు ఎంపిక

*గార్ల, నవంబర్21 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మంచి ప్రతిభ కనబరిచిన నాలుగు టీంలు జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికైనట్లు జనవిజ్ఞాన వేధిక మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల 8వ, 9వ, 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విభాగాల నుండి 48మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈటాలెంట్ టెస్ట్ నిర్వహణలో మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు, టిటిఎఫ్ నాయకులు మాళోత్ శివ, వీరు, మోకాళ్ళ రామచంద్రు, జనవిజ్ఞాన వేధిక కన్వీనర్ జబ్బ వీరస్వామి, ప్రముఖులు ఎడ్ల అప్పయ్య,లతో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తెలుగు మీడియం నుండి పోచారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఇంగ్లీష్ మీడియం నుండి జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా, ప్రవేటు పాఠశాలలో నిర్మలా హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని, రెసిడెన్షియల్ విభాగంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచాయని తెలిపారు. ఈనెల28న బుధవారం నిర్వహించే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన నాలుగు టీంలు హజరు కావల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలిచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక కావడంపట్ల మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల ఉపాద్యాయులు మంగయ్య, షరీఫ్, హరి, దేవేందర్‌రెడ్డి, రవి, రాజశేఖర్, బాలరాజు, మునీర్, తదితరులున్నారు.

## దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దు

**ఐకెపి సెంటర్ లోనే వడ్లు అమ్ముకోవాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 21, ప్రభాతవార్త*



దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ లోనే వడ్లు అమ్ముకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని బస్వరాజు పల్లి, పరుశురాంపల్లి, నగరంపల్లి ,అప్పయ్య పల్లి, సీతారాంపురం గ్రామాలలో ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని అన్నారు. రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని, దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, పి ఎస్ సి ఎస్ చైర్మెన్ కన్నబోయిన కుమార్ యాదవ్, గండ్ర సత్తిరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేనీ అశోక్, సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిలో చదువుతోపాటు వాలంటీర్ షిప్‌ను అభివృద్ధిచేయాలి




*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 21 ప్రభాతవార్త :*

విద్యార్థిలో చదువుతోపాటు వాలంటీర్ షిప్‌ను అభివృద్ధిచేయాలని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన సెనెట్‌హాల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్‌ల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రోగ్రాం ఆఫీసర్‌లనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే సోషల్ స్కిల్, లీడర్షిప్ స్కిల్, వాలంటీర్ స్కిల్స్ నేర్చుకోవాలన్నారు. 21వ శతాబ్దపు విద్యార్థి టెక్నాలజీని ఎలా వినియోగించాలి సామాజిక మాధ్యమాల వినియోగంపై నియంత్రణ తెలుసుకోవాలన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కావద్దన్నారు. అలాగే విమెన్ సేఫ్టీ, డ్రగ్స్‌పై అవగాహన, ట్రాఫిక్‌అవగాహన, సైబర్‌సెక్యూరిటీలపై వాలంటీర్లకు శిక్షణ చేయాలన్నారు. గతంలోఎన్నో జాతీయ అవార్డులు పొందిన విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథం ముందుకూడా అదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాలపై శ్రద్ధ వహించాలన్నారు. సభ అధ్యక్షులు ఈసం నారాయణ మాట్లాడుతూ నిధులు భారీగాతగ్గినట్లు, ఉన్నటువంటి గ్రాంట్‌ను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేస్తాం అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు వారి యూనిట్‌లు నిర్వహించిన కార్యక్రమాలను మై భారత్‌పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వీసీ ప్రతాప్‌రెడ్డిని, రిజిస్ట్రార్ మల్లారెడ్డిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందచేశారు.

# కేయూ డాక్టరేట్స్ అసోసియేషన్ ఏర్పాటు



*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 21 ప్రభాతవార్త :*

కేయూలో మొట్టమొదటి సారిగా అసోసియేషన్ ఆఫ్ కేయూ డాక్టోరేట్స్ (ఏకేయూడీ) అసోసియేషన్ ఏర్పడింది. ఈ మేరకు గురువారం కేయూలో ఏకేడీయుడీ నూతన కార్యవర్గాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కొల్లు నర్సింహరావు ఆధ్వర్యంలో ఎన్నుకుని అధ్యక్ష కార్యదర్శులు డా.ఎస్.రంగారెడ్డి, డా.చిలువేరు రాజ్‌కుమార్‌లను ప్రకటించారు. ఏకేయూడి ప్రధాన ఉద్దేవం వర్సిటీల్లో పరిశోధన, అకాడమిక్ అంశాలను పెంపొందించడమేనని చెప్పారు. ఏకేయూడీ నేతృత్వంలో సెమినార్స్, కాన్ఫరెన్స్, సింపోజియంలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అలాగే పరిశోధన జర్నల్స్‌ను ప్రచురించడంతోపాటు ఇండస్ట్రీస్‌తో ఎంఓయులు చేసుకుని రిసెర్చ్‌తోపాటు ఇతర అకాడమిక్ అక్టివిటీస్ చేస్తామని ప్రకటించారు. వర్సిటీకి పూర్వ వైభవంకోసం అసోసియేషన్ పనిచేస్తుందని వెల్లడించారు. ఏకేయూడీ గౌరవ అధ్యక్షులుగా డా.పుల్లా శ్రీనివాస్, అధ్యక్షులుగా డా.ఎస్.రంగారెడ్డి, జనరల్‌సెక్రటరీగా డా.చిలువేరు రాజ్‌కుమార్, ఫౌండర్‌ప్రెసిడెంట్‌గా డా.కొల్లు నర్సింహరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డా.బండి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డా.టి.ఆశీర్వాదం, వైస్ ప్రెసిడెంట్‌గా డా.బి.ప్రసాద్, డా.సంగాల ఎప్రామ్‌రాజ్, సెక్రటరీలుగా డా.పి.మహేందర్, డా.వి.సుధాకర్, స్పోక్స్ పర్సన్‌గా డా.జె.సత్యనారాయణ, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులుగా డా.ఎం.లింగయ్య, డా.ఒరవీందర్, చీఫ్ అడ్వయిజర్స్‌గా ప్రొ.ఈసం నారాయణ, ప్రొ.పెద్దమళ్ల శ్రీనివాసరావు, డా.బండ శ్రీకాంత్ నియమితులయ్యారు. కార్యవర్గం మూడేళ్లపాటు కొనసాగుతుందని, నూతన కార్యవర్గ బాధ్యులు స్పష్టం చేశారు.

# బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతీఘటించాలి

## నవంబర్ 26న కలెక్టరేట్ ఎదుట మహా ధక్నార్మిక,రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం

*నవంబర్ 21 ప్రభాతవార్త బాలసముద్రం*

:కేంద్రంలో మూడోసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారుహనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం యస్ రావు పాల్గొని మాట్లాడుతూ... కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిల పడుతుందన్నారు. మన జాతీయ వనరులు సంపదలను లూటీ చేస్తుందని, నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వంద రోజులు లక్ష్యాన్ని నిర్దేశించుకుందని వారు విమర్శించారు. లేబర్ కోడ్ లను నోటిఫై చేయడం, భారతీయ న్యాయ సంహిత 2023 (బిఎంఎస్) ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ద్వారా కార్పొరేట్ పెట్టుబడుదారుల బడ వ్యాపారస్తులకు ఆర్థికవేసులు బాట్లను కల్పించే



చర్యలను వేగవంతం చేసిందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ వినాశకర చర్యలను కార్మిక వర్గం రైతాంగం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలని, 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ విధానాలను నిరసిస్తూ నవంబర్ 21 నుండి 25వ తేదీ వరకు గ్రామాలు మండలాల్లో కరపత్ర ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 26వ తేదీన కలెక్టరేట్ ఎదుట మహాధర్న నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఏఐఏడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, యుటియుసి జిల్లా నాయకులు కే శివాజీ, నాయకులు బరుపట్ల మహేష్, మంద మల్లేశం, కారు ఉపేందర్ లు పాల్గొన్నారు.

## సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకుల శాఖలకు భద్రతా సూచన నోటీసులు అందజే

*తప్రభాతవార్త సుబేదారి:*



గురువారం రోజు ఉదయం సుబేదారి పరిధిలో గల బ్యాంకుల శాఖలకు భద్రతాపరమైన సూచనలు తెలియజేస్తూ నోటీసులు అందించారు ఈ మధ్య కాలంలో రాయపర్తి మండలంలో ఎస్ బి ఐ బ్యాంకులో దోపిడీదారులు బంగారాన్ని అపహరించిన విషయం తెలిసినదే ఈ కారణంగా సుబేదారి పరిధిలోగల బ్యాంకులకు జాగ్రత్తలు పాటించాలని సమాచారాన్ని తెలియజేసిన సిఐ సత్యనారాయణ రెడ్డి తోపాటు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది అన్ని బ్యాంకుల శాఖలను కలిసి వారికి బ్యాంకర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతను నోటీసుల రూపంలో అందజేశారు

## ఎ ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

*నవంబర్ 21, ప్రభాతవార్త బాలసముద్రం*

:హనుమకొండ: ఇంటర్ పరీక్ష ఫీజు పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ ఫీజులను వసూలు చేస్తున్న హనుమకొండ నగరంలోని ప్రవేటు జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, చిరంజీవి హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు కాలేజీలు ఫీజు మొత్తం చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని,విద్యా సంవత్సరానికి ముగింపుకు ఇంకా సమయం ఉన్న మొత్తం ఫీజులు కట్టాలని వేధించడం సరికాదని, ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకోకుండానే ప్రైవేటు కాలేజీలు ధనార్జన ధ్యేయంగా అవకాశాన్ని అదునుగా చేసుకొని ఫీజులు కట్టాలని వేధించడం మానుకోవాలని, పరీక్ష ఫీజు పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ, విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీ పై, చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు




# టీజీసెట్ ఫలితాలలో 9వర్యాంకు సాధించిన డా.జయంతి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 21 ప్రభాతవార్త :*



అసిస్టెంట్ ప్రొ.లెక్చరర్ ఉద్యోగాలకు అవసరమైన తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష టీజీ సెట్ 2024 ఫలితాలలో డా.జయంతి కి హిందీ సబ్జెక్టులో రాష్ట్రస్థాయి 9వ ర్యాంకు సాధించినందుకు ఆర్ట్స్ కళాశాల సీకెఎం కళాశాల, వాగ్దేవి కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు. డా.జయంతి ప్రస్తుతం సీకెఎం కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డా.జయంతి కేయూ నుంచి పీహెచ్‌డీ 2022సంవత్సరంలో ఆచార్య సిహెచ్ సంజీవ పర్యవేక్షణలో పూర్తిచేయడం జరిగింది. హిందీ సబ్జెక్టులో పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని వ్యాసాలు సమర్పించారు.

# రిజర్వేషన్లతోనే బీసీలకు న్యాయం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 21 ప్రభాతవార్త :*



స్థానికసంస్థలలో బీసీల రిజర్వేషన్లను 23శాతం నుంచి 42శాతానికి పెంచడానికి ఉన్న మార్గాలను నివేదిక రూపంలో బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు అందచేశారు. హన్మకొండ ఐడీఓసీలో జరిగిన డెడికేటెడ్ బీసీ కమిషన్ బహిరంగ విచారణలో పాల్గొన్న డా.శేషు మాట్లాడుతూ తమిళనాడులో బీసీల వర్గీకరణ ద్వారా బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన విధంగా అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎంబీసీల, సంచారజాతుల రాజకీయ వెనుకబాటు తనం ఆధారంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేసన్లు సాధించడానికి అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. స్థానికసంస్థలలో బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లను వర్గీకరించకపోవడం వలన దశాబ్దాలుగా బీసీలలోని మెజార్టీ కులాలకు రాజకీయ అవకాశాలు దక్కడం లేదనే విషయాన్ని కమిసనన దృష్టికి తీసుకవెళ్లారని, 42శాతం రిజర్వేషన్లు సాధించడానికి ప్రభుత్వం న్యాయం నిపుణులతో బిల్లును తయారుచేసి కేంద్రానికి పంపాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీసీ నాయకులు దారబోయిన సతీష్, ఎర్రబొజ్జు రమేష్ పాల్గొన్నారు.

# శ్రీ మహాత్మా హైస్కూల్లో మండల స్థాయి చెక్కిమకు సైన్స్ టాలెంట్ టెస్ట్

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 21*

గురువారం నాడు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు శ్రీమాత్మా హైస్కూల్లో చెక్కిమికి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాపర్తి మండలం ఎంపీడీవో ఆఫీసర్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు ఈ మండల స్థాయి పరీక్షలలో శ్రీమాత్మా హై స్కూల్ విద్యార్థులు ప్రకాష్ శివకృష్ణ శివ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది అదేవిధంగా మండలంలోని కేశపురం విద్యార్థులు మరియు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపీ కోవడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ కుంట రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సుధాకర్ దయాకర్ సరిత కిరణ్ అనిత రవీందర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు అతిక్రమించిన సరళ స్కానింగ్

**సెంటర్‌పై అధికారులు కొరడా ఝుళిపించేనా ?**
**నోటిసులకు యాజమాన్యం ఇచ్చిన సమాధానం ఏంటీ ?**
**స్కానింగ్ సెంటర్‌లో చేసిన తప్పులకు పనిష్మెంట్ ఉండదా ?**
**సరళా స్కానింగ్ సెంటర్‌కు ఇచ్చిన నోటీసు ను మీడియాకు ఇవ్వడంలో అధికారులు ఎందుకు జంకుతున్నారు,**
**కుంటి సాకులు అవసరమా ?**




**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సరళా స్కానింగ్ సెంటర్‌లో జరిగిన నిబంధనల అతిక్రమణపై జిల్లా స్థాయి వైద్య అధికారులు చర్యలు తీసుకునేనా? అధికారికంగా ఇచ్చిన నోటీసు మీడియాకు ఇవ్వండని జిల్లా వైద్యాధికారిని సైతం అడిగితే ఇవ్వడంలో ఆయన దాటవేశారు. దీనితో అధికారుల వైఖరిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ములుగు జిల్లా కేంద్రంలో సరళా స్కానింగ్ కేంద్రం పేరున ఏర్పాటు చేసిన స్కానింగ్ కేంద్రంలో నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించారనేది అధికారులు ఆకస్మికంగా జరిపిన దాడిలో వెల్లడయ్యింది. స్కానింగ్ కేంద్రంపై జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. విపిన్ కుమార్, మాత శిశు సంరక్షణ, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీకాంత్, డెమో సంపత్, ఎమో దుర్గారావు ల బృందం గర్భధారణ, పూర్వ గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 ప్రకారం అధికారుల బృందం ఈ నెల 6వ తేదీన జరిపిన దాడిలో పలు లోపాలు వెల్లడవడంతో వారు యాజమాన్యానికి నోటీసు జారీ చేశారు. వైద్యాధికారులు జరిపిన దాడిలో ఆసుపత్రిలో రికార్డులు పరిశీలించగా అవి సరిగా లేకపోవడం ఉన్న వాటిని సైతం సరిగా మెయింటెన్ చేయకపోవడం వారి పరిశీలనలో వెల్లడైంది. స్కానింగ్ సెంటర్‌లో ఏ టెస్టుకు ఎంత అనే ధరల పట్టిక వివరాలు డిస్‌ప్లే లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, డాక్టర్ల వివరాలు లేకపోవడం, రేడియాలజిస్టు లేకపోవడం బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మేనేజ్ మెంట్, ఫైర్ సర్టిఫికేట్ లేకపోవడం వంటి లోపాలను అధికారుల బృందం గుర్తించారు. గర్భస్థ స్కానింగ్ పరీక్షలు చేయడంలో ఏ డాక్టరు రెఫర్ చేశారో వంటి వివరాలు లేకుండా సెల్ఫ్ అని ఉండటం బట్టి చూస్తే వారు స్కానింగ్ సెంటర్‌లో ఎలాంటి పరీక్షలు చేశారో అనేది అర్థమవుతుంది. ములుగు జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైనందున జిల్లా నలుమూలల్లో రెఫరల్ డాక్టర్లను పెట్టుకొని వారికి సగానికి పైగా కమీషన్లు ఇచ్చి ప్రజలను నిలువు దోపిడి చేశారనే ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. అయితే సరళా స్కానింగ్ సెంటర్‌లో నిబంధనలు అతిక్రమించారనేది రూఢీ అయినందున చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నోటీసు ఇచ్చి వారి సమాధానం కోరారు. అధికారులు ఇచ్చిన నోటీసుకు యాజమాన్యం తనకు తోచిన సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.

**చేసిన తప్పులకు చర్యలు ఉండవా ?**

ములుగు జిల్లా కేంద్రంలో నిబంధనలు అతిక్రమించిన సరళా స్కానింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటారా ? లేదా ? అనేది సందేహాస్పదంగా ఉంది. ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల్ రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత స్కానింగ్ సెంటర్ పై దాడి చేయడం మంచి పరిణామమే అయినప్పటికీ, ములుగు జిల్లాలో ఇలాంటివి మరెన్నో ఉన్నాయనేది వాస్తవం. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌ల పై దాడి చేసి వారిని కట్టడి చేసి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

**జారీ చేసిన నోటీసును మీడియాకు ఇవ్వడంలో ఎందుకు భయం ?**

ములుగు జిల్లా కేంద్రంలో నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న సరళా స్కానింగ్ సెంటర్‌లో ఉన్న లోపాలను దాడిలో గుర్తించిన అధికారులు యాజమాన్యానికి నోటీసు జారీ చేశారు. అయితే ప్రభాతవార్త స్కానింగ్ సెంటర్‌కు ఇచ్చిన నోటీసు కావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగితే ఆయన ఇవ్వకుండా జాప్యం చేశారు. సంబంధిత సెక్షన్‌లో అడిగితే ఆ నోటీసును మీడియాకు ఇవ్వడం కుదరదని ఖరాఖండిగా తేల్చి చెబుతున్నారు. ఇదంతా చూస్తుంటే నిబంధలు అతిక్రమించిన సరళా స్కానింగ్ సెంటర్‌పై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది ప్రస్తుతం వేచి చూడాల్సి ఉంది.చెప్పారు. దీనిని బట్టి చూస్తే స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్కానింగ్ సెంటర్ యాజమాన్యంతో ఏమైనా పొల్యూట్ అయ్యారా ? అసలు చర్యలు తీసుకుంటారా లేదా ? నోటీసు ఇచ్చి చేతులు దులుపుకుంటారా ? అనే సందేహం రాకమానదు. ఏదీ ఏమైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రామప్ప దేవాలయానికి సందర్శించిన మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియా

***ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*** ములుగు జిల్లా వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయం సందర్శనకు విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియాకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికినారు.రామప్ప ఆలయ ప్రాంగణం లో పోలీస్ ల గౌరవ వందనం కేంద్ర మంత్రి స్వీకరించారు.కేంద్ర మంత్రి కి దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.కేంద్ర మంత్రి రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు కేంద్ర మంత్రి కి పట్టు వస్త్రాల తో సత్కరించి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.రామప్ప దేవాలయ ప్రత్యేకత అయినటువంటి నీటి పై తేలియాడే ఇటుక గూర్చి, ఆలయ చరిత్ర , శిల్ప సంపద విశిష్టత గూర్చి ఆలయ గైడ్ కూలంకషంగా కేంద్ర మంత్రి కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఎస్ పి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

**జిల్లా వ్యాప్తంగా దాదాపు 100 శాతం ఇంటింటా సర్వే జరిగింది.**
**సర్వే డేటా ఎంట్రీ తీరును పరిశీలించి,**
**ఆపరేటర్లకు దిశానిర్దేశం చేస్తున్న... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :** డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా పక్కాగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు గా 100 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎం.పి. ఓ. రహీం, ఈ డి ఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలి

**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్**



**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి ములుగు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరిగిందని జెవివి జిల్లా ఇన్చార్జి బోడ నర్సింగ్ చెకుముకి టాలెంట్ టెస్ట్ ములుగు మండల ఇన్చార్జి రత్నం ప్రవీణ్ లు తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందించడం కోసం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంటుందని విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథం తోనే చూడాలని ఈరోజు ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాలన్నీ శాస్త్రీయ విద్యా విధానంలో ముందు భాగాన ఉన్నాయని అందువల్లే ఆయా దేశాలన్నీ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయని రేపు మన దేశాన్ని కూడా అభివృద్ధి చెందిన దేశాలలో చేర్చాలంటే ఈ దేశ విద్యార్థులు యువకులు శాస్త్రయ అవగాహన పెంపొందించుకొని ముందుకు పోతే దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేసుకోవచ్చని అన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా అనేక మంది ప్రజలు మూఢనమ్మకాల్లో మునిగి తేలుతున్నారని ఆవిధమైన అంశాల పట్ల విద్యార్థులు ప్రతి అంశాన్ని పరిశీలించి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలలో మూఢనమ్మకాల పట్ల భయాన్ని తొలగించే విధంగా విద్యార్థులు తయారు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ లో 29 స్కూల్ల నుండి 30 టీములు పాల్గొన్నాయని గురుకుల విభాగంలో టీజీఆర్ఎస్ బాయ్స్ బండారుపల్లి, మొదటి స్థానం అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ దేవగిరిపట్నం, తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ మల్లంపల్లి, అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో విభాగంలో బిట్స్ స్కూలు, మొదటి స్థానం సాధించి జిల్లా చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక కావడం జరిగింది. వీరుతో పాటు మిగతా విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచారని భవిష్యత్తులో కూడా మరింత ఎక్కువగా ప్రతిభ కనబరచాలి అన్ని పోటీ పరీక్షలలో 100 ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దిగొండి భరత్, జె వి వి ఉపాధ్యాయులు శివరాం అదేవిధంగా వివిధ పాఠశాలల యజమాన్యాలు ఉపాధ్యాయులు మరియు 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో సెయింట్ ఆంథోని పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో 57 వ గ్రంథాలయ వారోత్స వాలను పురస్క రించుకొని వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో సెయింట్ ఆంటోని పాఠశాల విద్యార్థులు పాల్గొని బహుమతులు అందుకున్నారు. వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి వంగ శ్రేష్ట, మూడో బహుమతి ఈర్ల అక్షిత, వక్తృత్వం పోటీలో మొదటి బహుమతి దరావతు లక్ష్యనాయక్, మ్యూజికల్ ఛైర్ లో మొదటి బహుమతి చరణ్ కుమార్, రెండో బహుమతి మన శ్రీరాజ్, మూడో బహుమతి నందిక, రంగోలిలో మొదటి బహుమతి హరిని కార్తిక, అలోకిత, ఔషధలు బహుమతులు అందుకున్నారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆరవ కవితా రెడ్డి, ఏళ్ళ మధుసూదన్ అభినందించారు.

# ప్రజలకు ప్రయోజనకరంగా రోడ్డు వెడల్పు పనులు

ఎట్టకేలకు చాలా కాలానికి రోడ్డు అభివృద్ధి లక్ష్యం
ప్రజల సహకారంతో రోడ్డు వెడల్పు పనులు
పనులు పరిశీలించి బేష్ అన్న అధికారులు
క్రాస్ రోడ్డు నుండి గ్రామంలోకి ప్రారంభమైన పనులు
కాంగ్రెస్ హయాంలో రోడ్డు వచ్చిందని ప్రజలు హర్షం



**తాడ్వాయి, నవంబర్ 21, ప్రభాతవార్త:** ప్రజలకు రోడ్డు వెడల్పు పనులు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఎన్నో ఏళ్లగా రోడ్డు వెడల్పు లేక ప్రజలు నానా ఇబ్బందు లు పడ్డారు . ఊరులోని పశువులు కూడా ఈ రోడ్డుగుండానే వెళ్లేవి.ఇది ప్రధాన రోడ్డు అయినందున నిత్యం వాహనాల రద్దీ, ప్రయాణికులతో కిటకిటలాడేది. రోడ్డు వెడల్పు లేకపోవడంతో ఉదయం, సాయంత్రం క్రాస్ రోడ్డు నుండి మసీదుకు వెళ్లే క్రాస్ రోడ్డు వరకు రోడ్డంతా ఇబ్బందికరంగా ఉంటుంది. మంత్రి సీతక్క చొరవతో కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహం వల్ల రోడ్డు వెడల్పు పనులు మంజూరైయ్యాయి. కాటాపురానికి రోడ్డు వెడల్పు పనులు మంజూరు కావడం పై ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. రోడ్డు పనులు ప్రారంభమై రెండు మూడు రోజులు కావొస్తుంది. సంబంధితశాఖ అధికారులు రోడ్డు పనులను సందర్శించారు. రోడ్డు వెడల్పు పనులను వర్క్ ఇన్సెపెక్టర్‌తో కలిసి డిఈ పరిశీలించారు. రోడ్డు వెడల్పు , కాంక్రీటు పోసే విధానం పరిశీలించి పనులు నాణ్యతగానే ఉన్నాయని అన్నారు. రోడ్డు పనులు కూడా అన్ని వర్గాల ప్రజల సహకారంతో సాగుతున్నాయి. చాలా కాలానికి రోడ్డు వెడల్పు పనులు చేపట్టడంతో ప్రజలు, మహిళలు, యువకులు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెడల్పుతో వాహనాలు సాఫీగా వెళ్లేందుకు వీలవుతుంది. రోడ్డు పనులతో పాత బస్టాండ్‌కు ఒక విధమైన కల వచ్చిందంటున్నారు. పొలాలకు వెళ్లే కూలీలకు సైతం ఈ రోడ్డు నిత్యం రవాణ మార్గంగా మారింది. గ్రామంలోని అన్ని వార్డులలోని వ్యవసాయ కూలీలు, పాత బస్టాండ్ నుండి క్రాస్ రోడ్డు ద్వారా పొలాలకు వెళ్తుంటారు. మంచి వెసులుబాటు కలిగిందని కూలీలు అంటున్నారు. కాటాపురం హూస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాత బస్డాండ్‌లో బస్సు దిగగానే ఈ రోడ్డునుండే పాఠశాలకు వెళ్లేవారు.

# ఏటూర్‌నాగారం వార్త

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



**ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఏటూరానాగారం మండల పరిధిలోని రాంనగర్ గ్రామంలో మత్స్యకారులు గురువారం జెండా ఎగరవేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వాడబలిజ సంఘరాష్ట్ర ఉపాధ్యక్షులు గార ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మత్స్యకారుల దిన్త్సోత్సవాన్ని జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు. అంత గుర్తింపు ఉన్నప్పటికీ కూడా వృత్తి రిత్య వెనుకబడి ఉండటం మాత్రం చాలా బాధాకరంగా ఉందన్నారు. మన వృత్తిని, కులాన్ని బలోపేదం చేయడంకోసం ఆయన కొన్ని సలహాలు,సూచనలు మత్స్యకారులకు చేయడం జరిగింది. మన మంతా ఐక్యంగా ఉండని పక్షంలో ఈ వెనుకబాటు తనం తప్పదన్నారు. వప్పటికైనా మన కులస్తులు, పిల్లలు, పెద్దలు, యువత, రాజకీయ నాయకులు మేల్కొని మన వృత్తిని, కులాన్ని, కుల సంఘాన్ని మందుకు తీసుకెళ్లి ప్రభుత్వం అందించే పథకాలను అందరికీ చేరేలా కృషి చేయాలన్నారు. అనంతరం బద్ది మహేందర్, బుచ్చిబాబులు మత్స్యకారులు సొసైటి, సంఘాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గార నీలం, గార శ్రీను, గగ్గురి నాగేశ్వరరావు, అల్లి నాగేశ్వరరావు, తోట నాగేశ్వరరావు, బొల్లె గాలిబ్, అల్లి స్వామి, అల్లి మల్లయ్య, యువత తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మేడారం బాలికలకు బంగారు పతకాలు


రాష్ట్ర కరాటే పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం
మేడారం, ఊరట్టం ఆశ్రమ విద్యార్థులు



**తాడ్వాయి, నవంబర్ 21, ప్రభాతవార్త:** మేడారంలోని ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న బాలికలు చదవులోనే కాకుండా కరాటే పోటీల్లో సైతం ముందుకు దూసుకెళ్తున్నారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించి నటువంటి జిల్లాస్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్‌లతో పాటు బంగారు పతకాలు సాధించారు. కరాటే ఎస్.జిఎఫ్ సారధ్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా అధికారులు మేడారం బాలికలను అభినందించారు. 17 సంవత్సరాల విభాగంలో ఐదు జిల్లాలకు చెందిన మిగతా బాలికలతో మెలకువగా ఆడి విజేతలుగా నిలిచారు. మారు మూల ప్రాంతమైన మేడారం పాఠశాల నుండి తనుశ్రీ, ఊరట్టం హూస్కూల్ నుండి సాత్విక ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కరాటే మాస్టర్ సైతం ఈ విషయంపై ఆనందం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే బ్లాక్ బెల్ట్ పొందడం అంటే చాలా కష్టంతో కూడుకుందన్నారు. సూర్య అకాడమి మాస్టర్ చందా హనుమంతరావు, తదితర మాస్టర్లు విద్యార్థులు బ్లాక్ బెల్ట్‌లు సాధించడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. మేడారం, ఊరట్టం హైస్కూల్స్‌కు కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారన్నారు. మేడారం హెడ్ మాస్టర్ సాయి , వార్డెన్ సుమలత, ఉపాధ్యాయులు, పీడి, ఊరట్టం హెడ్ మాస్టర్ కల్తి శ్రీనివాస్, వార్డెన్ ఉపాధ్యాయులు విద్యార్థులను అ భినందించారు. మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రసంశించారు

## జెడ్పి హెచ్‌ఎస్ పాఠశాలలో చెకుముకి సైన్స్ పోటీలు

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



**ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:** జన విజ్ఞాన వేధిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించడం జరిగింది. ఇంచార్జి, ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన వహించిన ఈ సైన్స్ చెకుముకి పోటీలకు మండల విద్యాశాఖ అధికారి కె. మల్లయ్య ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ టెస్ట్‌లో కొందరు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికవడం జరిగింది. జిల్లా పరిషత్ విభాగం నుండి జెడ్పిహెచ్‌ఎస్ రామన్నగూడెం విద్యార్థి హాసిని, కె. శ్రీలవ్య, జి. రక్షితలు ఎంపికైనారు. అలాగే ప్రైవేటు స్కూల్ విభాగం నుండి సిఎస్ఐ స్కూల్ నుండి వి.ప్రణతి, ఎ. రాజేశ్వరి, ఎ. కార్తీక్, అలాగే రెసిడెన్సియల్ స్కూల్ విభోగం నుండి ఏహెచ్‌ఎస్ ఘన్‌పూర్ (జి) బి. రిషిత, బి. రిషిక,కె. శ్రీజాలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పల్లె నాగరాజు, పొడెం సమ్మయ్య, పత్రి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు తొందరగా రంగులు ఆద్దండి.

జిల్లా కలెక్టర్ కలిసిన దళిత సంఘాల నాయకులు.



**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహంకు మరియు పాత మాదిగ వాడ మూల మలుపులో ప్రభుత్వం చే నిర్మించబడిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనమునకు రంగులు అద్దుతూ ఈ నెల 26న భారత రాజ్యాంగం అమలు దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ మాట్లాడుతూ... ఈ దేశానికి దేశ ప్రజలకు రక్షణగా ఉన్నటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అణ గారిన పీడిత వర్గాల మహాజనులపై బాధ్యత ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ భవన్, విగ్రహ నిర్మాణ సమితి ములుగు జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ, మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చుంచు రవిమాదిగ దళిత నాయకులు మట్టేవాడ తిరుపతిమాదిగ, నద్దునూరి రమేష్ మాదిగ, జన్ను దేవేందర్ మాదిగ, ఓరుగంటి అనిల్ మాదిగ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ, ఫారెస్ట్ సంయుక్త సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలి

మొట్లగూడెం పేసా గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం :
ఐటీడీఏ పేసా సమన్వయ కర్త కొమురం ప్రభాకర్

**గోవిందరావు పేట ప్రభాతవార్త ( మొట్లగూడెం ) :** దశబ్ద కాలంగా 1965 సం “ లో నిరుపేద ఆదివాసీ గిరిజనులకు ఆనాటి ప్రభుత్వం 90 ఎకరాలు పంపిణి చేసిందన్నారు. కావున నేటి వరకు పట్టాలు లేకపోవడంతో, ప్రభుత్వాలు కల్పించే సంక్షేమ పథకాలు రైతు బంధు, భీమా లాంటి పథకాలు ఆదివాసులకు వర్తించడం లేదని, ఐటీడీఏ పేసా సమన్వయకర్త కోరం ప్రభాకర్ అన్నారు. గురువారం నాడు మోట్ల గూడెం గ్రామ పంచాయతీ లో గ్రామ కుల పెద్ద కోటే కృష్ణారావు సభధ్యక్షతన గ్రామసభ నిర్వహించిగా, గ్రామ సభ లో అటవీ, రెవిన్యూ వివాదంతో నిరుపేదలు నష్టపోతున్నారని గ్రామ సభ వాపోయింది. అటవీ, రెవిన్యూ సంయుక్త సర్వే నిర్వహించి పట్టాలివ్వాలని, గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానంచేశారు. స్థానిక ఎమ్మార్వో సృజన్ మాట్లాడుతూ, భూమాత లో అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు చేస్తామన్నారు. అటవీ ఎఫ్ సి ఓ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కొరకు తీర్మానం ద్వారా అన్ని అభివృద్ధి చేసు కొనుటకు మా శాఖ ద్వారా ఎలాంటి అడ్డంకులు చేయమన్నారు. గ్రామ సభ చేసిన తీర్మానాన్ని గౌరవిస్తామన్నారు.కొమరం ప్రభాకర్ మాట్లాడుతూ, గిరివికాసం పథకం ద్వారా గిరిజనులకు బోర్లు వేయాలని,గత సం“ వరదలవల్ల పంటపొలాల్లో ఇసుక మెటలను తొలగించాలన్నారు. ఎనిమిది ఎజెండా అంశాలపై పేసా గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సృజన్, ఎఫ్ సి ఓ ప్రభాకర్ ఆర్ ఐ రాజేందర్, మాజీ సర్పంచ్ సమ్మయ్య,ఉప సర్పంచ్ ఉపాధ్యక్ష కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శిసృజన, పీసా మొబిలైజర్ శశికుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## అప్పుల బాధ తో ఉపాధ్యాయని ఆత్మహత్య

**వాజేడు ప్రభాత వార్త :**అప్పుల బాధతో ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. వాజేడు ఎస్సై హరీష్ తెలిపిన వివరాల ప్రకారం వాజేడు మండలం పెదగొల్లగూడెం ఆశ్రమ పాఠశాల లో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న చాప బుచ్చయ్య (55) అప్పుల బాధ తో గురువారం తన స్వగ్రామం అయిన కోయ వీరాపురం గ్రామ శివారు లోని అడవిలో ఓ చెట్టుకు ఊరి వేసికొని ఉండగా గమనించిన గ్రామస్తులు హుటాహుటిన ఏటూరునాగారం ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అయన తెలిపారు. మృతుని భార్య రమణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు

**జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**సదుపాయాల కల్పనపై ఆదేశాలు జారి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**

ప్రభాతవార్త, రేగొండ :

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామంలోని రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగానికి సహకారాన్ని అందించాలని సూచించారు. రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం



రాశులను చూసి, తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని విధమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఇన్చార్జి లేనని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు వస్తే సహించబోమని, ఏమైనా లోపాలు తలెత్తితే ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాలు తరువు పేరుతో ఓ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తేమశాతం 17 వచ్చిన దాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాల్సిందిగా ఆదేశించారు. మిల్లుల్లో జాప్యం జరగకుండా పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని వినియోగించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, రైతు సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, పిఎసిఎస్ సీఈవో జగన్మోహన్, కొనుగోలు కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్, సహకార సంఘం వైస్ చైర్మన్ రూపి రెడ్డి భగవాన్ రెడ్డి, సభ్యులు పంచగిరి సుధాకర్, బండారి రఘు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి వినతి పత్రం అందించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రభాతవార్త, రేగొండ :

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిశీలనకు వచ్చిన కేంద్ర పౌరసరఫరాల సహాయ మంత్రి నిముబేన్ జయంతి భాయ్ బాంబునియాకి సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. సమగ్ర శిక్ష లో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులర్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు లక్ష్మణ్, నరేష్, మానస, స్వర్ణలత, రాజమోళి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జిఎంను కలిసిన స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్

భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా కు నూతనంగా జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏ రాజేశ్వర్ రెడ్డిని సింగరేణి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ సీనియర్ అడ్వకేట్ వలబోజు శ్రీనివాసచారి గురువారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సింగరేణి సంబంధించిన కోర్టు కేసుల విషయాలను వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కవీంద్ర ,పర్సనల్ మేనేజర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పిఎచ్‌సీ ఆకస్మీక తనిఖీ

నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెటర్నల్ చైల్డ్ కార్యక్రమ అధికారి డా.సారంగం గురువారం ఆకస్మీక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆరోగ్య కేంద్రంలోని థియేటర్లను శుభ్రంగా ఉంచుకోవాలని,రికార్డులను పరిశీలించి,ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవాలని,గర్భినీలకు కావల్సిన ఆరోగ్య సేవలు అందించాలని పలు సూచనలు,సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్దానిక డా.చైతన్య,హెల్తు ఎడ్యుకేటర్ కెవి రాజు,వైద్య సిబ్బంది,సూఫర్‌వైజర్ సుజాత,ఫార్మసిస్టు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సర్వే చేయించుకోని వారు తప్పనిసరిగా చేయించుకోవాలి

**-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, నవంబరు 21 ప్రభాతవార్త :



జనగామ జిల్లాలో సర్వే చేయించుకోని వారు తప్పనిసరిగా సర్వే చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలో 99శాతం సమగ్ర ఇంటింటి సర్వే పూర్తయినట్లు తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే వివరాలు ఇవ్వని గ్రామాల్లోని ప్రజలు పంచాయతీ సెక్రటరీని సంప్రదించాలని, పట్టణ ప్రజలు మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్‌ను సంప్రదించి సహకరించాలని తెలిపారు. ఈ ఒకటి రెండురోజులలో సర్వే చేయించుకోవాలని, ప్రతీ ఒక్కరూ కూడా సదవకాశంగా భావించాలన్నారు.

# శాంతిభద్రతే మా ధ్యేయం

**-జిల్లాలో 144సెక్షన్ ప్రశాంతం**

**-పోలీస్‌మయమైన మానుకోట**

మహబూబాబాద్,నవంబర్21,ప్రభాతవార్త:

చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటివారైనా శిక్షార్హులు అవుతారని, శాంతిభద్రతలే మా ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ జిల్లా ఏఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. రాష్ట్రంలోని లగుచర్ల ఘటనకు నిరసనగా కేటీఆర్ గురువారం మహబూబాబాద్‌కు వచ్చి ధర్నా నిర్వహించడం కోసం జిల్లా ఎస్పిని పర్మిషన్ అడుగగా జిల్లాలో అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ఉండాలని వారు అనుమతి నిరాకరించారు. దీనికి నిరసనగా జిల్లాలో



బిఆర్ఎస్ నేతలు ధర్నాకు దిగుతారనే సమాచారం మేరకు జిల్లాలో 144సెక్షన్ అమలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి పోలీస్ కవాతులో జిల్లా ఎస్పి పాల్గొని నెహ్రూసెంటర్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి ఆదేశాల మేరకు ఏఎస్పి మాట్లాడుతూ లగుచర్ల ఘటనతో మహబూబాబాద్ జిల్లాకు ఎలాంటి సంబంధం లేదని ఇక్కడ ధర్నా జరిగితే అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందని భారీఎత్తున పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడడం కోసమే పెద్దఎత్తున కవాతు నిర్వహించామని ప్రశాంతమైన జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు చోటుచేసుకుండా ప్రతి ఒక్కరు సహకరించా లన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం జిల్లాకు రాగా ఎలాంటి సంఘ టనలో చోటుచేసుకోకుండా వారి సమావేశాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు వారు గుర్తుచేశారు. మహబూబాబాద్‌లో చేపట్టిన 144సెక్షన్ ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, మరిపెడ సిఐ రాజ్‌కుమార్, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం తవ్విన ప్రాంతంలో

**-జంతుబలిచ్చారా..?నరబలిచ్చారా..?**

**-తవ్వకాల ప్రాంతంలో దుర్వాసన వస్తున్నట్టు ఆరోపణలు**

**-వారం రోజులు కావోస్తున్నా విచారణ ముందుకు సాగని వైనం**

**-దోషులను పట్టుకొని శిక్షించాలంటున్న ప్రజలు**

బయ్యారం,నవంబర్21,ప్రభాతవార్త:

కాకతీయుల కాలంలో నిర్మించిన బయ్యారం చెరువు కట్టపై గుప్తనిధుల కోసం అనేక సంవత్సరాలుగా తవ్వకాలు జరుగుతున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. బయ్యారం మండలంలో ఈ నెల 15న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం కట్టమైసమ్మ విగ్రహం వద్ద గత కొంతకాలంగా రెక్కి నిర్వహించి జెసిబి సహాయంతో మైసమ్మ విగ్రహాన్ని తొలగించి విగ్రహం కింద ఉన్న గుప్తనిధులను తీసుకొని ఆ గుంతను పూడ్చినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. దీనిపై అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఉన్నారా లేదా గుప్తనిధుల గ్యాంగ్ పనేనా అనేది మండలంలో చర్చనీయాంశంగా మారింది.

గుప్తనిధుల కోసం ఈ నెల 15న కొంతమంది ఈ ప్రాంతంలో దుబ్బగూడెం, సీతంపేట రోడ్డులోని పంటపొలాల పక్కన జెసిబి వాహనం, దాని ముందు బెలెనో బ్లాక్ వాహనం, ఒక తెల్లటి కారు ఆగి ఉండడం అక్కడకు వచ్చిన వారు మద్యం తాగుతూ ఉన్నట్లు రహదారి వెంట వెళ్లిన ప్రయాణికులు గమనించినట్లు సమాచారం. ఆ వాహనాలు పోలసుల సీసీ కెమెరాలకు చిక్కినట్లు సమాచారం.

గుప్తనిధులు తవ్విన నిందితులను పోలీస్‌లు ట్రేస్ చేసి జేసిబిని పట్టుకున్నారా.. పట్టుకుంటే అసలు నిందితులను కాపాడేందుకు అధికార, ప్రతిపక్ష నాయకులు పోలీస్ అధికారులపై ఒత్తిళ్లు తీసుకొస్తున్నారా అనేది వీడని మిస్టరీ. పోలీసు అధికారుల నోరు విప్పితేనే గాని గుప్తనిధుల రహస్యం వీడేది. చెరువులో చేపల కాపలాకు రోజు చేపల సొసైటి వారు కాపలా కాస్తుండడం, వారి కంట పడకుండా గుప్తనిధుల వేటగాళ్లు వచ్చారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. గుప్తనిధుల తవ్వకాల కేసు విచారణకు పోలీస్ అధికారులకు రాజకీయ నాయకుల పైరవీల వల్ల వారి పనితీరుకు సంకేళ్లు వేశారా అనే ప్రశ్నలు ప్రజల నుండి ఉత్పన్నం అవుతున్నాయి. 8శతాబ్దాల చరిత్ర కలిగిన బయ్యారం చెరువు కట్టమైసమ్మ తల్లి విగ్రహం కదలించిన వారిపై కక్షగట్టి పతనం చేస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

**-స్థానికుడు:పూనెం నర్సింహరావు**



కట్టమైసమ్మ విగ్రహం కదిలించి గుప్తనిధుల కోసం వారం రోజుల క్రితం జెసిబితో తవ్వి బంగారు లంకె బిందెలు తీసు కపోయినట్లుంది. గుంతలో ఎదో జంతు, నర బలి ఇచ్చినట్లుంది. రోజు మూగజీవాలను తొలుకొని కట్టపై వెళ్లేవాళ్లం. ఈ మద్యలో గుంత తవ్విన ప్రాంతంలో దుర్వాసన వస్తున్నట్లుంది.

**-స్థానికుడు:పూనెం పాపారావు**



రోజు కట్టపై మేకలు మేపుతాం. కట్టమైసమ్మ విగ్రహం ధ్వంసం చేసి గుప్తనిధులు తవ్వు కొని పోయినట్లుంది. మైసమ్మతల్లి వారిపై పగబట్టి చంపుతుంది. ఇలాంటి పని చేయడం వల్ల కట్టపైకి వెళ్లాలంటే భయంగా ఉంది. దుండగులను పట్టుకొని జైలులో వేయాలి. ఈ ప్రాంతంలో మళ్లీ దేవతలను పున:ప్రతిష్టించాలి.

# గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు

**ప్రభుత్వాలు మారిన రైతుల కష్టాలు తీరడం లేదుజస్టిస్ చంద్రకుమార్**

**ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:**

వ్యవసాయ రంగంలో రైతులు అవిశ్రాంతంగా పనిచేస్తూ వివిధ రకాల పంటలు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారని జస్టిస్ చంద్రకుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం వరంగల్ నగరంలోని అబ్బానికుంటలో గల తెలంగాణ రైతు సంఘం భవనంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వం, పంటలు కొనుగోలు చేయనందువల్ల రైతులు వ్యాపారులకు అమ్ముకోవడంతో నష్టాల పాలవుతున్నారని ప్రభుత్వాలే కొనుగోలు చేసి వ్యాపారులకు అమ్మాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా రైతుల సమస్యలు తీరడంలేదు ప్రొఫెసర్ వెంకటనారాయ రైతులు, అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ప్రయోజనకరంగా ఉండే ఇన్సూరెన్స్ పాలసీలు లేవని కౌలు రైతుల పరిస్థితి మరింత ఆందోళనకారంగా ఉందని ఆయన తెలిపారు. పరిశ్రమల పేరుతో రైతుల భూములను లాక్కోవడం సరికాదన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో, దేశం అభివృద్ధి చెంది ప్రాజెక్టుల నిర్మాణాలు హైబ్రిడ్ విత్తనాలు వాడడంతో పాటు రసాయనిక ఎరువులు ఉపయోగం వల్ల పంట అధిక దిగుబడి వచ్చిన రైతులకు ఎటువంటి మేలు జరగడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంభ బాబురావు సోమ రామ్మూర్తి హంసల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అణగారిన వర్గాలకు న్యాయం చేయ్యకపోతే ప్రభుత్వంపై యుద్ధమే....

**ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు..**



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి :**

మండల కేంద్రములో ఉన్న స్థానిక తహశీల్దారు కార్యలములో స్థానిక డిప్యూటీ తహసీల్దార్ భద్రు నాయక్ కు వినతి పత్రం అందించారు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్య వైద్యం ఉపాధి పేద ప్రజలకు అందకుండా కార్పొరేటీకరణ శరవేగంగా జరుగుతుందని ప్రభుత్వాల అండదండలతో కార్పోరేట్ సంస్థలు పేద ప్రజల జీవితాలను చిద్రం చేస్తున్నాయన్నారు పేద ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలైన ఉచితంగా విద్య వైద్యం. కూడు గుడ్డ నివాసం ప్రభుత్వమే అందించాలి అలాగే దున్నుకోవడానికి భూమి అందించాలి ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని చూపాలని అన్నారు ఈ సందర్భంగా మీడియాతో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై ధర్మ పోరాటం చేయబో తుందని. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు మండల నాయకులు ఎల్తూరి రాజేష్ జూపాక ప్రశాంత్ బహుజన నాయకులు కృష్ణకర్ పాల్గొన్నారు.

# నూతనంగా సవరించిన రొటీన్ ఇమినైజేషన్ పై శిక్షణ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, సవరించిన సార్వత్రిక ఇమినైజేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ నూతనంగా సవరించిన రొటీన్ ఇమినైజేషన్ లో వ్యాక్సిన్ ఇచ్చే రూట్స్ , డోసుల కొత్త వివరాల గురించి, వ్యాక్సిన్ నిలువల గురించి, కొత్తగా వచ్చిన యూవిన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ నిలువల కోసం ఉపయోగించే ఈ విన్ పోర్టల్ గురించి, వ్యాక్సిన్ ఇచ్చే ప్రదేశాలు ఎలా ఎంచుకోవడం ఒక మైక్రో ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం ఎలానో వివరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవల గురించి




వివరించే హ్యాండ్ బుక్స్ రిలీజ్ చేయడం జరిగినది. స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురహరి ,డాక్టర్ అతుల్, డాక్టర్ జోత్స్న ,దేవిడ్లు ఈ సవరించిన రోటిని ఇమినైజేషన్ పైన పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు .ఈ కొత్త విధానము త్వరలో అమలు చేస్తామని జిల్లా ఇమ్మైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ వివరించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్ సింగ్, స్టేట్ నోడల్ టీం డాక్టర్ మురారి ,డాక్టర్ అతుల్, డాక్టర్ జ్యోత్స్న ,డేవిడ్ వరంగల్ హనుమకొండ జిల్లాల వైద్యాధికారులు, సూపర్వైజర్స్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మేయర్ ను కలిసిన బల్దియా సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

**నూతనంగా ఎన్నికైన వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం**



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

ఇటీవల నూతనంగా ఎన్నికైన బల్దియా వరంగల్ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. నగరంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం లో కృషి చేసిన మేయర్ కు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తమ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టర్లు మేయర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పూజారి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు సుధాకర్, ఉపాధ్యక్షులు మేకల రమేష్ , దూకుడు సోమయ్య, సిలువేరు కోటేశ్వర్, బొంత సోమయ్య , ఒర్సు ఎల్లయ్య ఒర్సు మల్లయ్య చీఫ్ అడ్వైజర్ గోల్కొండ సాంబయ్య జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి రాజేందర్ కోశాధికారి మధుసూదన్ ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**27 డివిజన్ కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరం 27 డివిజన్ పరిధిలో ముదిరాజ్ బంధువుల సమక్షంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బయ్య స్వామి, పెద్దమ్మ తల్లి ఆలయ అధ్యక్షుడు యాట సత్యనారాయణ, గోవిందరాజుల గుట్ట రథసారథి చింతాకుల సునీల్ కుమార్ , 27 డివిజన్ కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి మత్స్యకారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ముదిరాజ్ పెద్దలు, కుల బాంధవుల తదితరులు పాల్గొన్నారు.




# వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని ముస్తాలపల్లి, చౌటుపర్తి, రాయపర్తి గ్రామాల్లో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు బుదవారం ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రాలను పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రాజిరెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు దాన్యం విక్రయించి మద్దతు పొంది, సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూ. బోనస్ పొందాలన్నారు. కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఉండేలా చూసుకోవాలని సెంటర్ నిర్వహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఏ.పి.ఎమ్ రమాదేవి, సి.సిలు కుమారస్వామి, రాజు ముస్త్యాలపల్లి మారుతి గ్రామాఖ్య సంఘం సభ్యులు -విమల, అరుణ, అనిత, నిర్మల, చౌటుపర్తి జై హనుమాన్ గ్రామాఖ్య సంఘం సభ్యులు -తిరుమల, రేణుక, రమ, గౌరి, రాయపర్తి గ్రామాఖ్య సంఘం సభ్యులు - లక్ష్మి, కావ్య, రాధ కాంగ్రేస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**నడకూడ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఆర్డీఓ డా. కణ్ణం నారాయణ**



**నడికూడ, ప్రభాతవార్త:**

హన్మకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుదవారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కణ్ణం నారాయణ సందర్శించారు. పాఠశాలలోని ఉపాద్యాయుల పని తీరు, విద్యార్థుల విద్యా ప్రగతిపై ఉపాద్యాయులతో చర్చించారు. పాఠశాలలోని మౌళిక వసతులను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. దాతల సహకారంతో కూడా ఈ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఉపాద్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు అయ్యే విదంగా ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**నడికూడ తహశీల్దార్ నాగరాజుకు ప్రత్యేక అభినందనలు**

నడికూడ ప్రాథమిక పాఠశాలలోని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి సఫియాను స్తానిక తహశీల్దార్ దత్తత తీసుకున్న విషయాన్ని తెలుసుకుని తాహశీల్దార్ నాగరాజును ఆర్డీవో అభినందించారు. ఈ సందర్భంగా నడికూడ తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన లైబ్రరీ, ల్యాబ్కు సంబందించిన సౌకర్యాలను కల్పించడంలో తాను కృషి చేస్తానని తెలిపారు. నడికూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఏమ్.ఈ.ఓ కె హనుమంతరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఎం కృపారాణి, ఉపాద్యాయులు శ్రీనివాస్, జయ, శివచేతన్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్కుమార్, తిరుపతి, సుభాని, శివకుమార్, శారద, జ్యోత్స్న, రాజు, కుమారస్వామి, రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపులు నియంత్రించాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

*జనగామ టౌన్, నవంబరు 21 (ప్రభాతవార్త) :*
జనగామ జిల్లాలోని అన్ని మండలాలలోపాటు పట్టణంలోని వార్డుల్లో పుట్టగొడుగుల్లా వెలసిన బెల్టుషాపులను నియంత్రించాలని కోరుతూ గురువారం సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో ధర్నాలు, ర్యాలీలతో నిరసనలుచేపట్టారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బ్యానర్లు, జెండాలతో పాటు మద్యం మహమ్మారి వేషధారణతో ర్యాలీగా వడ్లకొండ రోడ్డులోని జిల్లా ఆబ్కారీకార్యాలయం ముందు వరకునిర్వహించిన రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలతోపాటు, పట్టణంలోని వార్డుల్లో ఇష్టారాజ్యంగా నెలకొల్పిన బెల్టుషాపులను



వెంటనే నియంత్రించాలని డిమాండ్‌చేస్తూ ఆందోళన చేపట్టారు. కాగా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంఘటన స్థలానికి రావాలని కోరగా, సంఘటన స్థలానికి జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి చేరుకుని ధర్నా విరమింపచేయాలని, సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడించగా ధర్నా విరమింపచేశారు. డిసెంబరు వరకు అన్ని సమస్యలు పరిష్కరించాలని లేనియెడల తిరిగి జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సీఐ వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రావర్తి రాజు, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, బూడిదగోపి, రమణ, సిద్దిలింగం, నరేందర్, ధర్మభిక్షం, శ్రవణ్‌కుమార్,, దేవదానం, అజారుద్దీన్, రావర్తిసోమయ్య, కళ్యాణం లింగం, చెందునాయక్ పాల్గొన్నారు.

జనగామ



వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## సమాజంలో మూఢ విశ్వాసాలను పారద్రోలాలి

*బచ్చన్నపేట, నవంబరు 21 (ప్రభాతవార్త) :*



సమాజాభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, డాక్టర్ సృజన అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బచ్చన్నపేట చెకుముకి మండలస్థాయి పోటీలు మండల కన్వీనర్ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి, డాక్టర్ సృజన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే సైన్స్‌లో అభివృద్ధి సాధించాలని, మూఢ విశ్వాసాలు సమాజాన్ని ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయని, జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు కూడా విశేషంగా కృషిచేస్తున్నాయని, పిల్లలో శాస్త్రీయ విజ్ఞాన పెంపుకోసం చెకుముకి



లాంటి పరీక్షలు ఉపకరిస్తా యని, నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితంలో అమలు చేయాలని, విద్యార్థి దశనుంచి సైన్స్‌పట్ల మక్కువ కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. జేవివి మండల కన్వీనర్ నరసింహారావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి పరీక్షలను మండలంలోని 15పాఠశాలల్లో నిర్వహించామని, మండలస్థాయి పరీక్షలకు మండలంలో 14పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారని వీటినుంచి మూడు టీంలు నవంబరు 28వ తేదీన జనగామ జిల్లాకేంద్రంలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించాయని, అవి ప్రభుత్వం ఈఎం నుంచి ప్రభుత్వ ఉన్నతపాఠశాల కొన్నె, ప్రైవేటు ఈఎం వాణి హైస్కూల్, గురుకులాలు ఇంగ్లీష్ మీడియం నుంచి మోడల్ పాఠశాల బచ్చన్నపేటలు అర్హత సాధించాయని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రశేఖర్, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు బాలరాజు, సుధీర్, ఉపాధ్యాయులు యాదగిరి, సోమన్న పాల్గొన్నారు.

## తీవ్ర విషాదం

### - స్కూల్ బస్సుకిందపడి రెండేళ్ల బాలుడి మృతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
స్కూల్ బస్సుకిందపడి రెండేళ్ల బాలుడు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని చెరువుముందు తండా గ్రామపంచాయతీ పరిధిలోని రత్య తండాలో గురువారం నెలకొంది. సంఘటకు సంబంధించిన ఏఎస్ఐ కత్తి రమేష్ కథనం ప్రకారం... సీఎం తండాలోని రత్యతండాకు చెందిన వాంకుడోతు రమేష్ కుమారుడు శ్రీహాన్(2) స్కూల్ బస్సుకిందపడి ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. వాంకుడోతు రమేష్-మహేశ్వరిల కుమార్తె బాలయేసు పాఠశాలలో చదువుతుందని, గురువారం ఉదయం రమేష్ భార్య తన కుమార్తెను స్కూల్ బస్సు ఎక్కించేందుకు గాను తన కుమారుడు శ్రీహాన్‌తో కలిసి బస్సువద్దకు వచ్చారు. కుమార్తెను బస్సు ఎక్కించి ఆమెతో మాట్లాడుతున్న క్రమంలో శ్రీహాన్‌ను తల్లి పక్కన నిలబెట్టుకుందన్నారు. ఇంతలో తల్లి కుమార్తెకు బుక్స్, టిఫిన్‌బాక్స్ అందిస్తున్న క్రమంలో శ్రీహాన్ బస్సు టైర్ సమీపానికి చేరుకున్నాడని, డ్రైవర్ బస్సును కదిలించగానే బాలుడు బస్సుకిందపడిపోయి కన్నతల్లిముందే బాలుడు శ్రీహాన్ మరణించినట్లు తెలిపారు. ఈదుర్ఘటనతో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈసందర్భంగా మృతుడు శ్రీహాన్ తల్లి మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రతిభా పోటీల్లో వీవర్స్‌కాలనీ విద్యార్థుల ప్రతిభ

*జనగామ కల్చరల్, నవంబరు 21 (ప్రభాతవార్త) :*



విద్యార్థుల ప్రతిభా పోటీల్లో జనగామ పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభా పురస్కా రాలు అందుకున్నారు. 57వ గ్రంథాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విద్యార్థుల ప్రతిభా పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రతిభా పురస్కారాలు అందుకున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈసందర్భంగాపోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారిని అభినందించారు.

## నెల్లుట్ల చెరువు కెనాల్‌లో యువకుడి మృతదేహం లభ్యం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
లింగాలఘణపురం మండలం నెల్లుట్ల చెరువు కెనాల్‌లో గురువారం ఒక యువకుడి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికుల సమాచారం మేరకు కెనాల్‌లో యువకుడి మృతిచెంది ఉండడాన్ని పోలీసులు యువకుడి గుర్తింపు వివరాలను వాట్సప్ ద్వారా తెలుసుకొని యువకుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పల్నాడుజిల్లా నాదెండ్లకు చెందిన పరకాల సాయిచరణ్(20)గా గుర్తించారు. అతడు ప్రస్తుతం ఇక్కడ ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడనివి చారణలో తెలిసిందని, యువకుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఫోక్‌డాన్స్‌లో జాతీయస్థాయికి వావిలాల విద్యార్థుల ఎంపిక

*పాలకుర్తి, నవంబరు 21 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జానపద నృత్య పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయిలో గురువారం రోజున హైదరాబాద్ స్కర్ట్‌లో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీఈఓ కె.రాము, ఏయంఓ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కె.రాణి విద్యార్థులను పాఠశాల మండల విద్యార్థికారి, ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సహాయ సహకారాలు అందిస్తున్న మహాత్మా హెల్పింగ్ హాండ్స్ అధినేత గంటా రవీందర్ విద్యార్థులను పాఠశాల సిబ్బందిని అభినందించారు. జాతీయస్థాయిలో గ్వాలియర్ మధ్యప్రదేశ్‌లో డిసెంబర్‌లో జరగబోయే పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నారు.

## మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

*పాలకుర్తి, నవంబరు 21 (ప్రభాతవార్త) :*
మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి సంబరాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, ప్రైవేటు మొత్తం 20ఉన్నత పాఠశాలలు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. టాలెంటన టెస్టును తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య ప్రారంభించారు. పరీక్ష అనంతరం బహుమతిప్రధానోత్సవం స్థానిక ప్రధానోపాధ్యాయురాలు పి.శోభారాణి అధ్యక్షతన ప్రథమ, ద్వితీయ, తృతీయ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.రమేష్, శైలజ, జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ నీలకంఠం, అబ్బర్వర్ శ్రీహరి, ఉపాధ్యాయులు బాబయ్య, శ్రీనివాస్, తమ్మి మధు, జెత్రుత, యాకయ్య, నరసింహామూరినత, రవి, అన్నపూర్ణ, సోమల్లు, తిరుమల్, దిలీప్ పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల అవతరణ దినోత్సవం

*పాలకుర్తి, నవంబరు 21 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో 21వ ప్రపంచ మత్స్యకారుల అవతరణ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ ఇన్‌వార్జి చిక్కుడు రాములు, మండల మహాసభ అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ సైనికుడు డాక్టర్ కల్పల్ భిక్షపతి ముదిరాజ్ హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజులను బీసీ డీ నుంచి ఏలోకి మారుస్తామని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. ముదిరాజులు రాజ్యాంగబద్ధంగా పదవులు సాధించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కట్ల సదానందం, ముదిరాజ్‌కుల బంధువుల పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర**

**అధ్యక్షుడు పల్లె మురళి**

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి అన్నారు. గురువారం ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట ఓంకార్ భవన్‌లో ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి, గడ్డం నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టు పట్టించిందని అన్నారు. విద్యార్థులు సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో మరియు వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కారిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగిందని అన్నారు. విద్యార్థి యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేశారన్నారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనసాగుతు న్నారన్నారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడన్నారు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ నాగెల్లి కొమురయ్య, కమిటీ సభ్యులు కల్లెపల్లి రాకేష్, అజయ్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందించి ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సర్టిఫికెట్స్ అందించారు. తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార సాధికారత సంస్థ వారి ఆధ్వర్యంలో నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామానికి చెందిన 35 మంది మహిళలు కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంప్ కారాలయంలో సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

## పాఖాలలో వనదర్శిని కార్యక్రమం

ఖానాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త



ప్రభుత్వ అటవీశాఖ పాఖాల వన్యప్రాణి విభాగం నర్సంపేట రేంజ్ వారి ఆధ్వర్యంలో గురువారం ఖానాపురం మండల పరిధిలోని పాఖాలలో వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మదర్స్ ల్యాండ్ పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు. పాఠశాల బాలబాలికలు పాఠశాల అటవీ ప్రాంతంలోని పాఖాల చెరువు, బట్టర్ ఫ్లై పార్క్, బయో డైవర్సిటీ పార్క్, అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణం పైన అవగాహన కొరకు ఈ వనదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వన సంరక్షణే మన సంరక్షణ అని తెలిపారు. వనాల(అడవుల)ను కాపాడుకుంటేనే మానవ మనుగడ రంక్షింపబడితేనే జంతువులు రక్షింపబడుతాయని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ పుట్టిన రోజున ఒక మొక్క నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రమేష్, సునీత, నార్య, ఫారెస్ట్ డ్రైవర్ శివ, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, మదర్స్ ల్యాండ్ పాఠశాల కరెస్పాండెంట్ రమేష్, ప్రిన్సిపాల్ నవీత, ఉపాధ్యాయ సిబ్బంది సుధాకర్, బాలుకుమార్, మహేందర్, సరిత, పద్మ, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు

నెక్కొండ, నవంబర్ 21, ప్రభాతవార్త

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి నెక్కొండ గౌతమి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు మరోసారి చాల్లా చాటారు. చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రైవేట్ పాఠశాలలో విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అనంతరం మురళీధర్, ప్రిన్సిపల్ కల్పన తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పాక శ్రీనివాస్, ఉపాధ్యా బృందం అభినందించారు.



## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు



నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం జడ్పీహెచ్ఎస్ నర్సంపేట పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు టి రమేష్ కుమార్ అధ్యక్షత వహించారు. నర్సంపేట పుర ప్రముఖులు ప్రముఖ విద్యావేత్త గండు లింగయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం శాస్త్ర ప్రచారం రూపొందించడం బాధ్యతగా భావించి ఆ విరాళ కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదికను అభినందించారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్స్‌లో ప్రావీణ్యతను పెంచడానికి సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి పరిశీలనా శక్తిని రేకెత్తించడానికి ఈ చెకుముకి సైన్స్ సంబరాలు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 30 పాఠశాలల నుండి 90 విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొన్నారు. తొలుత టెక్నికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను ప్రశ్న పత్రాలను ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్, జిల్లా చెకుముకి కన్వీనర్ ఎండి రాయబోస్, జెవివి నర్సంపేట అధ్యక్షులు పెరుమాండ్ల కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మరియు నర్సంపేట కన్వీనర్ బి నవీన్ కుమార్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి గణేష్, ఉమామహేశ్వరరావు, బుచ్చి రాములు, గోపాల్ రావు, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, రాజేష్, నందగోపాల్, మురళి, మరియు వివిధ పాఠశాలల గైడ్ టీచర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఉద్యోగికి కరెంట్ షాక్

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని లక్నెపల్లి గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉద్యోగికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాల య్యాయి. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సంగెం మండలం వర్లారిగూడ గ్రామానికి చెందిన గుగులోతు కృష్ణ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బ్రేకర్‌కు కలర్ వేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ సరఫరా కలిగిన ఫీడర్‌కు తగలడంతో ఒక్కంతా గాయలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన తోటి ఉద్యోగులు కరెంట్ ఆఫ్ చేసి అతనిని రక్షించారు. తీవ్ర గాయాలైన కృష్ణను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## ప్రజా పాలన విజయోత్సవాలు

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



నెల్లుట్ల సుమన్ సాంస్కృ సారథి కళా బృందంచే నర్సంపేట మండలం గార్లగడ్డ తండాలో గురువారం కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలనలో ఆగరు గ్యారెంటీలలో అమలైనటువంటి సంక్షేమ పథకాలన్నీ అమలు కాబోతున్న సంక్షేమ పథకాల పైన ఆటపాటల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోచన, తాళ్ల సునీల్, గాదెపాక బాబు బరిగల రవీందర్, తాళ్లపల్లి అశోక్, పాల్గొని ఊరి ప్రజలని అలరించారు. ప్రతి సంక్షేమ పథకం గురించి వివరించారు.

## దుగ్గొండి ఎస్‌బిఐ బ్యాంకును తనిఖీ చేసిన సీఐ

దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంకులో ఆకస్మికంగా దుగ్గొండి రూరల్ సీఐ సాయిరమణ గురువారం తనిఖీ చేశారు. ముందుగా బ్యాంకులో లాకర్ గదిని సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా పరిశీలించారు. బ్యాంకు ముందు షటర్ ఎలా ఉంది అని పరిశీలించారు. బ్యాంకులో అలారం సరిగ్గా మోగుతుందా తనిఖీ చేశారు. బ్యాంకు చుట్టు పరిసరాలు ఎలా ఉన్నాయి ముందస్తు ఎలాంటి చోరీలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, పోలీసులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాల్ పల్లి మండల రూరల్ గ్రామాలైన కమలాపూర్ నాగారం ఆజంనగర్ నందిగామ దీక్షకుంట పంబపూర్ గొల్ల బుద్ధారం నేరేడుపల్లి వదిన పెల్లి గోర్లవీడు కొంపల్లి ఎస్ఎం కొత్తపెల్లి గ్రామాలలో గురువారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ



కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని కేంద్రాలను ఓపెన్ చేశారు .అనంతరం ఆయా కేంద్రాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు, రైతన్నకి మేలు చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని, దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య గౌడ్, నాయకులు గురిజాల రవి, తోట సంతోష్ రూరల్ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## లోక కళ్యాణం కోసమే గాయత్రి హోమం

**గాయత్రీ పరివార్ యుగ శిల్పి సదానందం**

**మండల కేంద్రంలో ఘనంగా గాయత్రి హోమం**

**మహా అన్నదానం**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



లోక కళ్యాణం కోసమే గాయత్రి హోమం నిర్వహించడం జరుగుతుందని గాయత్రి పరివార్ యుగ శిల్పి సదానందం అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలో బండారి రాజయ్య బుచ్చమ్మ, బండారి శంకర్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో గాయత్రి హోమం నిర్వహించారు. ఈహోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత 4 సంవత్సరాలుగా రాజయ్య, శంకర్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గాయత్రి హోమం నిర్వహించడం వల్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతారని ఎలాంటి అరిష్టాలు ప్రజల దరిచేరవని అన్నారు. హోమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ పుత్రులు ఆచార్య రమేష్, బాల కొమురెల్లి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు అలవాటు పడిన నేరస్తుని అరెస్ట్

**6 ఇండ్లలో దొంగతనాలకు**

**పాల్పడిన మైనర్ బాలుడు**

**ఎట్టకేలకు నేరస్తుడిని**

**పట్టుకున్న పోలీసులు**

**నేరస్థుడు నుండి 25 తులాల**

**వెండి, 5వేల నగదు స్వాధీనం**

**పోలీసులను అభినందించిన**

**జిల్లా ఎస్పీ కిరణ్ కారే**

*ప్రభాతవార్త ప్రతినిధి ,జయశంకర్ భూపాలపల్లి*

ఆన్లైన్ బెట్టింగ్ డబ్బుల కోసం దొంగతనాలకు అలవాటు పడిన నేరస్తుని గణపురం పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీసులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన సమావేశంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరాలు తెలుపుతూ.. మండల కేంద్రంలోని నాగ వీధి, ఫైల్వాన్ కుటుంబాల 6 ఇళ్లలో రాత్రులు తాళాలు పగుల గొట్టి దొంగతనాలు జరగడంతో



భూపాలపల్లి డిఎస్పి భూపాలపల్లి సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ మల్లేశ్, గణపురం ఎస్సై అశోక్ తమ సిబ్బందితో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి నిందితుల కోసం ప్రత్యేక దృష్టి సాధించారని తెలిపారు . ఈ క్రమంలో గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో నమ్మదగిన సమాచారం మేరకు ఒక మైనర్ బాలున్ని పట్టుకుని విచారించగ, మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలుడు తన తండ్రి సాదీ కి వెళ్ళి, తల్లి వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ బోల్ల వ్యాపారం చేస్తుండగా తాను ఒక్కడే ఇంటి వద్ద ఉంటు ఆన్లైన్లో బెట్టింగ్, పేకాట, కోడిపంధాలు ఆడుతూ అప్పుడప్పుడు మద్యం తాగి తిని జల్సాలు చేసే వాడిని పోలీసులు తెలిపారు.. ఖర్చుల కోసం డబ్బులు లేక ఫైల్మాండ్ల లు వ్యాపారం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళగా ఇండ్లను ఎంచుకుని వాటిలో దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశం తో గత 20 రోజుల క్రితం ఎస్.కె చోటామియా అతని కొడుకులు ఎస్.కె.జానీ, ఎస్.కె మొయినొద్దీన్ ఇళ్లలో దొంగతనం పడి వెండి బంగారు ఆభరణాలు దొంగిలించారు .గత వారం రోజుల క్రితం సలీం , చంద్ పాషా, కనుకుంట్ల శైలజ, కనుకుంట్ల నరేశ్ ఇండ్లలో దొంగతనాలు చేసి తన మీద ఎటువంటి అనుమానం రాకుండా తన ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్టుగా తన ఇంటి తలుపులు బీరువాలు పగలగొట్టి గ్రామస్తులను నమ్మించినాన్ని తెలిపినాడు.ఇట్టి నిందితుని నుండి 5 వేల నగదు మరియు 25 తులాల వెండి ఆభరణాలు రికవరీ చేసిన పోలీసులు తెలిపారు . ఈ సందర్భంగా వరుస దొంగతనాలను చేస్తున్న మైనర్ బాలున్ని పట్టుకున్న చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ , పోలీస్ స్టేషన్ సిబ్బందిని, సిసిఎస్ సిబ్బందిని భూపాల్ పల్లి ఎస్.పి కిరణ్ కారే అభినందించారు.



## ప్రమోషన్ల ఘనత ఏఐటీయూసీదే

**కేటికే6లో ప్రమోషన్ల ఆర్డర్**

**కాపీలను అందజేసిన గని మేనేజర్**

*భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త*

సింగరేణిలో క్యాటగిరి ప్రమోషన్లు ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని కేటీకే 6 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే6 ఇంక్లైన్ గని మేనేజర్ రామ్ భరోస్ మహాతో ఏఐటియు సి పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రమోషన్లు పొందిన కార్మికులకు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ మాట్లాడుతూ సింగరేణిలో ప్రమోషన్ల ఘనత కేవలం ఏఐటీయూసీదే అని అన్నారు. ఎంతో కాలం నుండి ప్రమోషన్లను సింగరేణి యాజమాన్యం వాయిదా వేస్తుంటే గుర్తింపు సంఘంగా గెలిచిన సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యాజమాన్యాన్ని కలిసి ప్రమోషన్లు ఇప్పియడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమోషన్లు పొందిన కార్మిక సోదరులు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఏఐటియూసి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీభూక్యా గణేష్, మైన్స్ కమిటీ సభ్యులుమేడిపల్లి శ్రీనివాస్, ఏఐటియూసీ నాయకులు సిద్దయ్య, రజాక్, మనోజ్, రహీమ్ లు పాల్గొన్నారు.



## మటన్, చికెన్ సెంటర్లను తరలించాలి

*భూపాలపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మటన్,చికెన్ సెంటర్ యాజమాన్యంల పై చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణం లోని మటన్,చికెన్ సెంటర్లు పరిశుభ్రమైన మాంసాన్ని విక్రాయించడం లేదన్నారు. ముఖ్యంగా ఆరోగ్యమైన మేకలు కోయటం లేదన్నారు. మేకల,గొర్రెల సంబంధిత అధికారులు తనిఖీ చేసాకనే మంచివైతేనే వాటిని కోసి విక్రయాలు చేపట్టాలి కానీ అలా జరగటం లేదు అని అన్నారు. స్లానిటరీ హౌస్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మటన్,చికెన్ సెంటర్లు మెయిన్ రోడ్ కు ఉండటం వల్ల దుమ్ము ధూళి వాలిన మాంసాన్ని విక్రయిస్తున్నారు అని అన్నారు. చికెన్ మటన్ సెంటర్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ కు వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాన్ని చేపడతామని ప్రవీణ్ అన్నారు. సిపిఐ నాయకులు క్యాతారాజు సతీష్, నూకల చంద్ర మొగిలి, వేముల శ్రీకాంత్,నేరెళ్ల జోసెఫ్, పీక రవి, లోకిని రమేష్, గోనెలా తిరుపతి, ఏకు రాములు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

*ప్రభాతవార్త,రేగొండ :*



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు వేడునూతుల నిశిధర్ రెడ్డి పరమశించారు. మండలంలోని కనుపర్తి గ్రామానికి చెందిన గోవా మొగిలి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బిజెపి నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మూర్తిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చి ఎల్లవేళలా తోడుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, ఉపాధ్యక్షులు జాలిగాపు రాజయ్య, సాదు దేవేందర్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సమస్యలను పరిష్కరించాలి

**-నూతన డిఈవోను కలసిన పిఆర్‌టియు**

మహబూబాబాద్,నవంబర్21,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో ఉన్న విద్యా సమస్యలను పరిష్కరించాలని పిఆర్‌టియు జిల్లాశాఖ అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. గురువారం సంఘం సభ్యులతో కలసి నూతనంగా జిల్లాకు వచ్చిన జిల్లా విద్యాధికారి ఏ.రవీందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికి కొన్ని అప్‌గ్రెడెడ్ పాఠశాలలో ప్రధాన సబ్జెక్టులను



బోధించుటకు ఉపాధ్యాయులు లేరని వెంటనే వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. అదేవిధంగా కేజీబివి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. ఎపిపిసి ఖాతాల్లో స్కావెంజర్ల నిదులు నేటికి జమకాలేదన్నారు. నూతన విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సారథ్యంలో జిల్లా విద్యా వ్యవస్థ అగ్రగామిగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల సతీష్‌రెడ్డి, గీత, రాంజీ, సుజాత, ఉమాదేవి, మోహన్‌నాయక్, కౌసల్య, నాగరాజు, రవిచంద్ర, విజయ్, రామారావు, శ్రీను, శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి జీవితానికి తొలిమెట్టు

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

మహబూబాబాద్ రూరల్,నవంబర్21,ప్రభాతవార్త:



జీవితంలో ప్రతి వ్యక్తి తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలని దానికి తొలిమెట్టు పదోవ తరగతి అని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదోవ తరగతి విద్యార్థినిలతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ స్థాయి పోటీ పరీక్షలకైనా 6నుండి 10వ తరగతి వరకు ఉన్న అంశాలే పునాది అన్నారు. ఇప్పుడే ఆ విషయాలపై పట్టు సాదించాలని తెలిపారు. ప్రతీ సబ్జెక్టుకు ప్రత్యేకమైన నోట్స్ పెట్టి అభ్యాస దీపికల నుండి ప్రతి వారం ముఖ్యమైన ప్రశ్నలను ప్రాక్టీస్ చేసి విషయంపై పట్టు సాదించి ఎక్కువమంది విద్యార్థినిలు 10జిపిఏ సాదించాలన్నారు. ఉపాధ్యాయుల నుండి గైడెన్స్ పొంది ఇష్టపడి చదివి గత ఫలితాల కంటే ఉత్తీర్ణతశాతం పెరగాలని తెలిపారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటేశ్వర్లు, కె.గిరిజ, శ్రీవాణి, రమేష్‌లు పాల్గొన్నారు.

## డిఈవోను కలసిన యుటిఎఫ్ బాధ్యులు

మహబూబాబాద్ రూరల్,నవంబర్21,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏ.రవీందర్‌రెడ్డిని గురువారం టిఎస్‌యుటిఎఫ్ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. జిల్లాలోని విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు. ఎస్.మల్లారెడ్డి, మురళీకృష్ణ, ఎస్.కె యాకుబ్, స్వప్న, రవికుమార్, మంజుల, జనార్ధనాచారి, మంజుల, ప్రవీణ్, హరినాయక్, వెంకటేశ్వర్లు, ఇమామ్, ప్రసాద్, యాకయ్య, సునిత, బాలరాజు, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను జైల్లో పెట్టించిన బిఆర్ఎస్ ధర్నాలు ఎవరికోసం

మహబూబాబాద్ టౌన్,నవంబర్21,ప్రభాతవార్త:



గత పదేండ్లలో రైతులను జైల్లో పెట్టించి వారి విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకుల ధర్నాలు ఎవరికోసమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర బిసి నాయకులు శంతన్‌రామరాజు ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ప్రజలను, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి ఇప్పుడు వారిపై కపట ప్రేమను చూపిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ధర్నాలకు పూనుకుందని ఎద్దేవా చేశారు.

## ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**-బిసి గణన వివరాలు బయటపెట్టాలి**

**-ముదిరాజ్‌లను బిసి-ఏకు మార్చాలి**

**-తెలంగాణ ముదిరాజ్‌ల మహాసభ మండల అధ్యక్షుడు ఉపేందర్**

మరిపెడ,నవంబర్21,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని బిసీ జనాభాలో ముదిరాజులు అత్యధికంగా 13శాతం ఉన్నారని అటువంటి ముదిరాజ్లకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్, బత్యం లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మరిపెడతో పాటు ఎల్లంపేట గ్రామంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో శాసనమండలి చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుండి మత్స్యకార్మికులకు సుమారు వెయ్యికోట్ల లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కులగణనలో బిసి గణన వివరాలను బయటపెట్టాలన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి-ఏకు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌ల అభ్యున్నతికై కాంగ్రెస్ పార్టీ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, వెంకన్న, నాగయ్య, ఉప్పలయ్య, వెంకన్న, రవి, శ్రీను, లక్ష్మయ్య, పెద్దబిక్షం, నర్సింహ, వెంకన్న, ఉప్పలయ్య, రమేష్, అశోక్, యాకుబ్, కర్ణాకర్, మల్లేష్, బిక్షం, మహేష్, లింగయ్య, శ్రీను, మల్లయ్య, ఎల్లయ్య, కార్తిక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

మరిపెడ,నవంబర్21,ప్రభాతవార్త:

సైన్స్‌తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందుతుందని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. గురువారం స్థానిక కనకదుర్గ ఫంక్షన్‌హాల్లో జెవివి మండల అధ్యక్షుడు బయగాని రమ్మోహన్ అధ్యక్షతన జరిగిన చెకుముకి పరీక్షల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌తో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితాదేవి, ప్రధానోపాధ్యాయులు అనంతరావు, రామచంద్రు, మంగు, సుభాన్, తిరుమలరావు, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## బిసి ఉద్యోగుల సంఘాలకు సభ్యత్వం ఇవ్వాలి

మహబూబాబాద్ టౌన్,నవంబర్21,ప్రభాతవార్త:



బిసి ఉద్యోగుల సంఘాలకు సభ్యత్వం ఇవ్వాలని ఉమ్మడివరంగల్ జిల్లా తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ దొంతోజు ఓంకార్, కోకన్వీనర్ గునిగంటి శ్రీనివాస్‌లు కోరారు. గురువారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో బిసి కమీషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకు సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, ఉన్నత విద్య కోసం ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలని అట్రాసిటి కేసులో నుండి రక్షణ కల్పించాలని కోరినట్లు తెలిపారు.

## గ్రూప్-4 సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్

మహబూబాబాద్,నవంబర్21,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-4 పరీక్షా ఫలితాల్లో ఎంపికైన విద్యార్థులకు గురువారం దృవపత్రాల పరిశీలన చేశారు. జిల్లావ్యాప్తంగా గ్రూప్-4 ద్వారా 71మంది ఎంపిక కాగా 61మంది సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌కు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## మానుకోటలో చెకుముకి సంబరాలు

మహబూబాబాద్ రూరల్,నవంబర్21,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం జెవివి మండల అధ్యక్షుడు బండి నరేందర్‌రెడ్డి ఆధ్యక్షతన చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాడానికి ఈ పరీక్షలు ఎంతగానో దొహదపడుతాయన్నారు. విద్యార్థులకు ఈ అవకాశం కల్పించిన జెవివికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు మల్యాల శాస్త్రవేత్త ప్రశాంత్, హెచ్.ఎం వీరన్నలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 28న జరిగే జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలకు హాజరవనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునిత, చంద్రశేఖర్, వీరభద్రం, భాగ్యమ్మ, శ్రీనివాస్, శ్రీనివాస్, సునిత, రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, ఉమాదేవి, అధ్యాపకులు హరికిషన్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉచిత చేప పిల్లల పంపిణీ

నెల్లికుదురు,నవంబర్ 21, ప్రభాతవార్త

ముదిరాజ్‌ల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీలో బాగంగా మండలంలోని 11గ్రామాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను 30 చెరువులు,కుంటల్లో 5లక్షల 16వేల చేపపిల్లలను అయా గ్రామాల్లో చెరువుల్లో వదిలినట్లు మత్స్య శాఖ జిల్లా అధికారి వీరన్న తెలిపారు.కాగ చేపల పంపిణీ కార్యక్రమాల్లో మత్స్య శాఖ సీనియర్ సహాయకులు యాకుబ్ అలీ,అధికారులు శ్రీవతి, విష్ణు, సుమన్‌లతోపాటు జిల్లా మత్స్యకారుల సంఘం చీఫ్ ప్రమోటర్ (డిఎఫ్‌సిఎస్) కొత్తూరి రమేష్,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న,నెల్లికుదురు గ్రామ మత్స్య సహకార సొసైటి అధ్యక్షులు కోల సోమయ్య,కోల సుధాకర్,ఇండ్ల వెంకన్న,కోల వీరయ్య,కోల నర్స య్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** ప్రభుత్వం మత్స్యకారులకు అందచేస్తున్న చేపపిల్లల పంపిణీలో బాగంగా మండలంలోని చిన్ననాగారం ఊర చెరువు,మర్రికుంట చెరువుల్లో కలిపి 64వేల చేపపిల్లలను మత్స్యశాఖ అధికారులతో కలిసి చెరువుల్లో వదిలారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ....ఉచిత చేపపిల్లల పంపిణీతో మత్స్య కారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడ్తుందని,అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయం చేస్తున్నారని ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామమత్స్య శాఖ అధ్యక్షులు శీలం శ్రీను,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యేడి యాకాంతం,గుండ్ల నర్సయ్య,వైదుగుల కుమార్‌రెడ్డి,ముత్యాల వెంకన్న,శీలం నర్స య్య,ముత్యాల అశోక్, సంపత్, సోమయ్య, రాములు,చంద్రమౌళి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.



**చిన్నగూడురు :** మండలకేంద్రంలోని ముదిరాజ్ కాలనీలో గురువారం మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు కోల శ్రీను జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ముదిరాజ్‌లకు అందాల్సిన ఫలాలు దక్కెలా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు శ్రీను, సభ్యులు చాట్ల ముత్తయ్య, మల్లయ్య, వెంకన్న,రామచంద్రు, యాదగిరి, ముత్తయ్య, రమేష్, వీరయ్య, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## పశువులకు ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్సశిబిరం

ఖానాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని చిలుకమ్మ నగర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ది సంస్థ ఉమ్మడి వరంగల్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంకు స్థానిక పశువైద్యాధికారిని జిల్లా వెటర్నరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.శ్రీలక్ష్మి హాజరై ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టేల ఇంగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉన్నదని ఈ యొక్క అవకాశాన్ని పాడి రైతు సోదరులు సదినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 126 పశువులు రాగా 41 ఎదకు రాని, 32 దూడలకు నట్టల నివారణ మందులు, 9 గర్భకోషవ్యాదులకు చికిత్సలు చేశారు. వీఏ అనిల్గో, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎండి. జహంగీర్, గోపాలమిత్రలు కే.నర్సింహాచారి, సీహెచ్ లక్ష్మీనారాయణ, ఎండీ. మజీద్, గ్రామ పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు కుమ్యునిటీ హాల్ నిర్మించాలి

నెల్లికుదురు,నవంబర్ 21, ప్రభాతవార్త



ముదిరాజ్‌లకు ప్రతిగ్రామంలో కమ్యునిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరి చేసి త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్ బండారి మల్లయ్య ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్స వంను పురస్కరించుకుని సంఘం సభ్యులతో కలిసి ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏండ్లుగా వృత్తిని నమ్ముకుని జీవిస్తునన ముదిరాజ్ కులస్తులకు 50సంవత్స రాలకే పెన్షన్,ఇందిరమ్మ ఇల్లు,చేపల వేటకు వెళ్ళువారికి చేపల వృత్తి పనిముట్లు,చేపలను అమ్ముకోవడానికి ద్విచక్ర వాహనాలు, రూ.5లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బూండ్ల ఉప్పలయ్య,కార్యదర్శి రాజబోయిన యాకయ్య,డైరెక్టర్లు కొండ సమ్మయ్య,బండారి నాగయ్య,నారాబోయిన మల్లేష్,చొప్పరి సారయ్య,పులిగుజ్జు సమ్మయ్య,కుల పెద్దలు బూండ్ల శ్రీనివాస్,జన్నె యాకయ్య,చొప్పరి సారయ్య,బండారి ఉప్పలయ్య, రాములు,మహేష్,స్వరూప,అశోక్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

ఇనుగుర్తి,నవంబర్ 21, ప్రభాతవార్త

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ముదిరాజ్‌లు జెండా ఎరురవేసి జెండా పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లం యాకయ్య,సొసైటీ అధ్యక్షులు మాలి ముత్తయ్య,ప్రధాన కార్యదర్శి సొప్పరి శ్రీను,గుండ్రపల్లి దేవేందర్,చట్టబోయిన బిక్షం,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## 6గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

ఇనుగుర్తి,నవంబర్ 21, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తాము ఎన్నికల్లో అధికారంలోకి వస్తే 6గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని,హామీలను అమలు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిటి ఆకుల రవికి ఏఐఎంకెఎస్,సిపిఐఎంఎల్ బృందం నేతృత్వంలో గురువారం వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ సంయుక్త కార్యదర్శి పైండ్ల యాకయ్య మాట్లాడుతూ...గ్యారెంటీ హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలైనప్పటికి కనీసం రూ.4వేలు ఇస్తామన్న పెన్షన్లు ఇవ్వకపోవడం దారుణమని,తక్షణమే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ కందాల రంగన్న,ఏఐఎంకెఎస్ జిల్లా నాయకులు జానకి రాములు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థుల ఎంపిక

చిన్నగూడూరు,నవంబర్21,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో చిన్నగూడూరు విద్యార్థులకు జిల్లాస్థాయి టెస్ట్‌కు ఎంపికై య్యారు. మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి అఖిల్‌కుమార్, 9వ తరగతి విద్యార్థి గణేష్, 10వ తరగతి విద్యార్థి లక్ష్మణలు జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టార్ రెహమాన్, చెకుముకి మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కెజీబివి ఎస్.వో లలిత, సైన్స్ టీచర్ సుగుణాకర్, వెంకట్రాంనర్స య్య, విమల, వెంకన్న, నాగేశ్వర్‌రావు, సతీష్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ బోనాల వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో గంగమ్మ బోనాల వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రతి యేటా చేపట్టే ఈ వేడుక్లో భాగంగా గ్రామ సమీపంలోని గుట్టపై ఉన్న గంగమ్మ ఆలయం వద్ద తగిన ఏర్పాట్లు చేశారు. స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో తరలివెళ్లారు. వారంత గంగమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. పిల్లా పాపలతో పాడిపంటలతో చల్లంగా ఉండాలని వేడుకున్నారు.

## టిఎన్‌జీవోస్ జనరల్ సెక్రటరిగా చెన్నారావుపేట తహసీల్దార్

చెన్నారావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరిగా చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్ ఎన్నికయ్యారు. ఇప్పటికే రెండు సార్లు ఎన్నికైన తహసీల్దార్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వరంగల్‌లో జరిగిన టీఎన్‌జీవోస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, జేఏసి రాష్ట్ర కో చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా తహసీల్దార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. కాగా మూడో సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తహసీల్దార్‌ను కార్యాలయ సిబ్బంది, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# గూడూరు హైస్కూల్‌ను సందర్శించిన డిఇఓ

## పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం

*గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త*

గూడూరులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. ఎస్ఎస్‌సి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన డిఇఓ ఈ వార్షిక పరీక్షలు విద్యార్థులందరు 10 జిపిఎ సాధించేలా కష్టపడి చదవాలని కోరారు. ఈమేరకు వార్షిక పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేసారు. ఎస్ఎస్‌సి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయే విధంగా ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి చాప్టర్ వారీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. తాను మరోమారు పాఠశాలను సందర్శించేనాటికి విద్యార్థులు మంచి పురోగతిని సాధించాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజన పథకాన్ని కూడా డిఇఓ పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించిన డిఇఓ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసారు. ప్రతి రోజు మెనూ ప్రకారం



విద్యార్థులకు ఖచ్చితంగా భోజనం అందించాలని ఆదేశంచారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిఇఓ షీల్డులు బహుకరించారు. సందర్శన కార్యక్రమంలో డిఇఓ వెంట ఎమ్మీఓ రవికుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు శుభ్రం చేసిన కాంగ్రెస్ నాయకులు

*గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త*

పార్టీ కార్యకలాపాల్లో నిత్యం బిజీగా గడుపుతున్న కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలవైపు కూడా దృష్టి సారించారు. గూడూరులోని జాతీయ రహదారిపై పేరుకుపోయి ఉన్న దుబ్బ కారణంగా వాహనదారులకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఉందంటూ ఏకంగా చీపుర్లు పట్టుకొని రోడ్డుపైకి వచ్చారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని జాతీయ రహదారిపై ఒక చోట దుబ్బ, ఇసుక పేరుకుపోయి ఉన్న కారణంగా వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని గుర్తించిన పలువురు కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో దుబ్బను తొలిగించే పనికి దిగారు. కొంత మేర పార్టీ శ్రేణులు, కొంతమేర కూలీలతో రోడ్డుపై ఉన్న దుబ్బను చీపుర్లతో శుభ్రం చేసి ఎత్తిపోసారు. ఈ



కార్యక్రమంలో కొమ్మాలుతో పాటు మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, సయ్యద్, గంగయ్య, సూరయ్య, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెకుముకి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

*గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త*

జనవిజ్ఞాన వేదిక మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలుర హైస్కూల్‌లో మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను ఎమ్మార్సీ ద్వారా వెల్లడించారు. మండలస్థాయి టాలెంట్ టెస్టుకు మండలంలోని ఆరు హైస్కూల్స్, ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొన్నారని, ఎమ్మీఓ రవికుమార్ ఈ మండలస్థాయి టెస్టును ప్రారంభించారని తెలిపారు. టాలెంట్ టెస్టులో హైస్కూల్స్ విభాగంగా పొనుగోడు పాఠశాల ప్రథమ, తీగలవేణి పాఠశాల ద్వితీయ స్థానాల్లో నిలవగా రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో దామరవంచ గిరిజన గురుకులం ప్రథమ, మర్రిమిట్ట జ్యోతిబాపూలే బాలికల గురుకులం ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఈ పాఠశాలల విద్యార్థులు ఈనెల 28న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు




హాజరు కానున్నట్లు తెలిపారు. కాగా మండలస్థాయి టెస్టులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిఇఓ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో హైస్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ హెచ్ఎంలు, జెవివి ప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు ప్రశంసపత్రాలు అందజేత

*కొత్తగూడ నవంబర్ 21 ప్రభాతవార్త*

: జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీ పరీక్ష మండల కేంద్రంలోని గిరిజన బాలుర స్పోర్ట్స్, బాలికల పాఠశాలలో విద్యార్థులచే గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎంలు సారయ్య, రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పోటీ పడగా అందులో రెసిడెన్సియల్ విభాగం నుండి టి డబ్ల్యూ యు ఆర్ జె సి కొత్తగూడ గాంధీ నగర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలు బి సౌమ్య,యం. శ్రీనవ్య, డి. హిందు లు అలాగే జిలా పరిషత్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ఈ.భాను, వి. చరణ్ చంద్ర, ఏ. క్రిష్టు లు జిల్లా స్థాయికి సెలెక్ట్ కాబడినరాని జన విజ్ఞాన వేదిక కొత్త గూడ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య మరియు ప్రధాన కార్యదర్శి దూపటి సుధాకర్ లు తెలియజేశారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

*కొత్తగూడ నవంబర్ 21 ప్రభాతవార్త*

టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక జిల్లా కార్యదర్శి ముల్కం వీరస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో గురువారం నిర్వహించారు.అధ్యక్షులు: పూనెం రామచందర్, ప్రధాన కార్యదర్శి: బోడమంగిలాల్,ఉపాధ్యక్షులు గా వజ్జ శ్రీరాములు, జయసుధ, కోశాధికారి డి.మోహన్ లాల్, కార్యదర్శులు పి.శ్రీలత, ఇ.నారాయణ, కె.రాధిక కె సుకన్య , వి.సుభాష్, ఆడిట్ కమిటీ, శ్రీరాములు,అడ్వైజర్ కమిటీ పి కొమురయ్య, జె శివకృష్ణ, యాకాంతం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మల్కం వీరస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం టిఎస్ యుటిఎఫ్ అని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యుటిఎఫ్ నుండి బరిలో దిగుతున్న నర్సి రెడ్డి గారిని మరోసారి గెలిపించాలని అన్నారు.

## గుంజేడు ముసలమ్మ జాతర లో బినామి వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి.

*కొత్తగూడ నవంబర్ 21 ప్రభాతవార్త*

మండలం లోని గుంజేడు గ్రామపంచాయితీ లోని ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ గుంజేడు ముసలమ్మ జాతర ప్రాంగణం లో బినామి పేరిట కిరాణం,కూల్ డ్రింక్ షాపు నడుపుతున్న నల్లెపు సాంబయ్య అనే గర్జనేతరుడు జాతర లో నాసి రకం సర్కులను అధిక ధరలకు అమ్మకాలు చేస్తూ ఇష్టా ర్నాజ్యగా అక్రమ ధరలకు అమ్మకాలకు పాల్పడుతూ జాతరకు వచ్చే భక్తులను దోపిడీ చేస్తున్నాడని, బినామీ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు ఈత విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. తక్షణమే ఇతని పై దేవదాయ అధికారులు చర్యలు తీసుకుంటూ ఇతని బినామీ దోపిడీని కట్టడి చేసి ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి, జాతర ప్రాంగణం నుంచి సదరు వ్యక్తిని బయటకు పంపించి జాతర యొక్క ప్రతిష్టను కాపాడాలని లేని యెడల తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు కార్యక్రమం లో బూర్క పవన్,పులసం శివకృష్ణ,వట్టం కౌశిక్,బొల్లి సుశాంత్,బంగారి చరణ్ లు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## రేకులతండాలో సమగ్ర వైద్య శిబిరం

*కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త*




మండలంలోని ధనసరి శివారు రేకులతండాలో గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తండావాసులకు రక్తపోటు, మధుమేహం, హెచ్ఐవి, ఆర్‌పిఆర్, హెపటైటిస్ పరీక్షలతో పాటు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి వారి ఇంటివద్దనే వైద్య పరీక్షలు నిర్వహించడం వల్ల వారి ఆరోగ్య స్థితిగతులు తెలుస్తాయన్నారు. మానసిక ఆరోగ్యపరమైన కౌన్సిలింగ్, సుఖ లైంగిక సమస్యల పరిష్కారం కొరకు సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా సురక్ష కేంద్రానికి సంబంధించిన కరపత్రాలను పంపిణి చేసారు. ఈ శిబిరంలో సురక్ష కేంద్రం మేనేజర్ బి రమేష్, వైద్య సిబ్బంది కోమలత, రజిత, శిరీష, మానస, రమ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టబాటు ధరలు కల్పించాలి

*కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త*



రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్వి ఆవుల కట్టయ్యలు డిమాండ్ చేసారు. ఈమేరకు డిటిఓ ఎ ర్రయ్యకు గురువారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరు పూర్తి స్థాయిలో లేదని, రైతులకు యేడాదికి రూ.12వేలు ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ కూలీలలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ కందాల రంగన్న, జానకిరాములు, జంపాల రాంప్రసాద్ పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

*కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త*

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. జనవిజ్ఞాన వేదిక మండలశాఖ ఆధ్వర్యంలో స్టేషన్ కేసముద్రం హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను




విడుదల చేసిన ఎమ్మీఓ మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంచుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. అందుకొరకు ఇలాంటి ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొనాలని కోరారు. మండలస్థాయి టాలెంట్ టెస్టుకు మండలంలోని 12 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా పెనుగొండ, కల్వల, కేసముద్రం ఎహెచ్ఎస్, వివేకవర్ధిని పాఠశాలలకు చెందిన 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు ఎంపికైనట్లు జెవివి మండలశాఖ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

ఐదు వందల యాస్పిరేషన్ బ్లాకులు ఏర్పాటు

డిమాండ్ ఉన్న పంటలనే సాగు చేయాలి

కేంద్ర సహాయ మంత్రి జయంతి భాయ్ బాంబునియా

ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి

రూపురెడ్డిపల్లిలో రైతులతో మాట్లాడిన మంత్రి

రేగొండ, ప్రభాతవార్త : మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం 500 అస్పిరేషన్ బ్లాక్ లను ప్రకటించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిబాయి బాంబునియా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కేంద్ర సహాయ మంత్రి పర్యటించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామంలో రైతు సహకార సంఘాన్ని కేంద్ర సహాయ మంత్రి నీ మొబైల్ జయంతి భాయ్ బాంబునియా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. బయాలజికల్ పాఠ్యాంశాన్ని విద్యార్థులు చదివి మంత్రికి వినిపించారు. దీంతో మంత్రి విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి కి విద్యార్థులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీల కు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్యానికి పిల్లల విద్యకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరు అవ్వాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఓపి రిజిస్టర్ను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది కి వైద్య సేవలు అందుతున్నాయని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించారు. మాత శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణీల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రూపురెడ్డిపల్లి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ లో ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో భూసారాన్ని బట్టి పంటలు సాగు చేయాలని అన్నారు. దీని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులు గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవసరమైన సిడబ్ల్యుసి కేంద్రాలను అందుబాటులోకి తేవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహ ముత్తారం, పలిమల మండలాలను నీతి అయోగ్ ఎస్పిరేషన్ బ్లాక్లుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాలలో వ్యవసాయ, విద్య, వైద్య, డి ఆర్ డి ఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలను పారామీటర్లను నిర్దేశించామని తెలిపారు. మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన కేంద్ర సహాయ మంత్రికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిషేధర్ రెడ్డి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అదనపు కార్యదర్శి కుష్బూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, రైతు సహకార సంఘం చైర్మన్ మోతే బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ రూపురెడ్డి భగవాన్ రెడ్డి, సభ్యులు పంచగిరి సుధాకర్, బండారి రఘు, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది, ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా తెలిపారు. ఈనెల 23, 24తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025క్యాంపెయిన్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 క్యాంపెయిన్‌ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే 18సంవత్సరాలు నిండినవారు 01జనవరి, 2025నాటికి 18సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫారం-6 కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఫారం 7 జాబితాలో అభ్యంతరాలు తెలుపడానికి, పారం 8 ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి(ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త ఎపిక్ దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి) అని తెలిపారు. ఈనెల 23, 24తేదీల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బూత్‌స్థాయి అధికారులు ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం, కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు వెబ్‌సైట్ ద్వారా మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# భూమి ఆక్రమణ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై కేసు నమోదు...

30 సంవత్సరాల నుండి వేధిస్తున్నాడు అంటూ బాధితుల ఆవేదన...




హన్మకొండ బ్యూరో,ప్రభాత వార్త : భూమి ఆక్రమణ వివాదం లో మహబూబ్ బాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ నగరం లోని హంటర్ రోడ్ వినాయక నగర్ రోడ్ నం.1 దుర్గా దేవి కాలనిలో 500 గజాల స్థలాన్ని ఆక్రమణకు ప్రయత్నం చేశారని రుద్రోజు పద్మావతి భర్త సుగ్రీవ చారి పిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేశారు. ఎఫ్ ఐ ఆర్ నం.679/2024 కేసు వివరాలు 329(4) 324(5) 309(4) 308(4) 303(2) 74,79,351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు పోలీసు లు తెలిపారు. శంకర్ నాయక్ స్థల యజమాని కి చెందిన కంటైనర్ తో పాటు గృహ వరణ వస్తువులను దొంగలించారు . బాధితుల పై దాడి చేసి సెల్ ఫోన్ గుంజు కొని ఏం ఎల్ ఏ తో పాటు ఆయన అనుచరులు భూమి ఆక్రమణ చేసి ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతామని బెదించారు.

# పోలీస్ ప్రజా సేవకు అంకితం కావాలి...

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ బ్యూరో , ప్రభాత వార్త: పోలీసులు శాంతి భద్రతల పరిరక్షిస్తూ, పోలీస్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం ప్రజల సేవకు అంకితం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పిలుపునిచ్చారు. తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళ (సివిల్) పాసింగ్ అవుట్ పరేడ్‌ను(దీక్షాంత్ పరేడ్) గురువారం మడికొండలోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిధిగా హాజరై ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ళ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో విశ్వవ్ర చూపమని, తమ సేవలతో దేశ ప్రతిష్టలను పెంపటామని శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ కానిస్టేబుళ్ళ చేత సిటిసి ప్రిన్స్‌పాల్ రవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది పోలీసులు మాత్రమేనని, నేటి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ళు ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యారని. ముఖ్యంగా శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అలాగే ప్రజల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజల స్నేహపూర్వకంగా వ్యవహరించాల్సి వుంటుందని. అలాగే క్రమశిక్షణ అనేది ప్రతి పోలీస్ అధికారికి ముఖ్యమని గుర్తించుకోవాలని, శిక్షణ సమయంలో అనుసరించిన క్రమశిక్షణను రాబోవు రోజుల్లో కూడా అనుసరించాలని. అనునిత్యం విధినిర్వహణలో ఎదురయ్యే పనివత్తిడితో పాటు ప్రతికూల పరిస్థితులలో కూడా బాధ్యతలు నిర్వర్తించాల్సి వుంటుందని. ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీ విధులు నిర్వహించే పోలీసులకు సమాజంలో గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, అధికారుల గుర్తింపు వుంటుందని. ఉన్నత చదువులు చదివి నైపుణ్యంతో పనిచేయాలనుకున్నవారికి పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో పనిచేసేందుకు అవకాశాలు అధికమని. నూతన పరిజ్ఞానంపై మరింత పట్టుసాధించడంతో పాటు, కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలుచేస్తూ తెలంగా రాష్ట్ర పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసురావాలని,పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరం జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సిపి ట్రైనీ కానిస్టేబుళ్ళకు తెలిపారు. శిక్షణ కేంద్రం ప్రిన్స్‌పాల్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ట్రైనీ కానిస్టేబుళ్ళకు గత ఫిబ్రవరి మాసంలో ప్రారంభమైన తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ సమయంలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం. లా అండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్ మరియు అంతర్గత భద్రత, పోలీస్ చట్టాలు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ మరియు ఫోరెన్సిక్ మెడిసిన్‌క అవుట్‌డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్ మరియు మాబ్ ఆపరేషన్లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్,ట్రాఫిక్, ఫస్ట్ ఎయిడ్, పోలీస్ అప్లికేషన్ల వినియోగం మొదైలెన అంశాల్లో ట్రైనీ కానిస్టేబుళ్ళకు శిక్షణ అందజేయడం జరిగిందని ప్రిన్స్‌పాల్ తెలిపారు. ఈ సందర్భంగ శిక్షణలో ప్రతిభ కనబరిచిన నాగరాజు, రవి,శేఖర్ గౌడ్‌లకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, శ్రీనివాస్, వైస్‌ప్రిన్స్‌పాల్ రమణబాబు, ఏసిపిలు తిరుమల్, సురేంద్ర, అనంతయ్య, ఆర్.ఐ ఉదయ్‌భాస్కర్, శ్రీనివాస్, శ్రీధర్, స్పర్జన్‌రాజ్, ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్,మంగిలాల్, కిషన్‌తో పాటు ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇన్‌డోర్,అవుట్‌డోర్ సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# బ్యాంక్ మేనేజర్ లు బాధ్యతగా ఉండాలి

హసన్ పర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త: ప్రజాధనాన్ని అతి జాగ్రత్తగా చూడాల్సిన ప్రతి బ్యాంకు మేనేజర్ తగిన జాగ్రత్తలు తీసుకుని బాధ్యతగా ఉండాలని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తెలిపాడు. కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మేనేజర్ లతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశాడు. రాయపర్తి బ్యాంక్ లో జరిగిన దోపిడిని దృష్టిలో ఉంచుకుని ప్రతి బ్యాంకు మేనేజర్ తన విధిగా భావించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. అదేవిధంగా వాచ్ మెన్ లను నియమించుకోవాలని కోరాడు. బ్యాంకుల్లో దోపిడి సమయంలో అలారం సిస్టం ను సైతం ఉంచడం వలన ప్రజాధనానికి రక్షణ కల్పించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని కోరాడు.



## బదిలీపై వెళ్తున్న ఏఎస్సై సత్యనారాయణకు సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై సత్యనారాయణ బదిలీ అయ్యారు. భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న ఏఎస్సై దాసరి సత్యనారాయణను దుమ్ముగూడెం సీఐ అశోక్‌బాబు, ఎస్సై గణేష్‌లు సిబ్బంది శాలువాతో గురువారం సన్మానించారు. దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆరు సంవత్సరాలుగా హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్సైగా సేవలు అందించిన సత్యనారాయణను వారు అభినందించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## పెట్రోల్‌బంకును తనిఖీ నిర్వహించిన దుమ్ముగూడెం తహసిల్దార్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం శివారు కన్నాపురం గ్రామంలో ఉన్న జియో పెట్రోల్‌బంకును దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ గురువారం తనిఖీలు నిర్వహించారు. గత కొన్ని రోజుల క్రితం నూతనంగా ప్రారంభమైన పెట్రోల్‌బంకును ఆయన సందర్శించి తనిఖీ చేశారు. వినియోగదారులకు కల్పించే సౌకర్యాల కల్పనపై తహసిల్దార్ పరిశీలించారు. అక్కడ పెట్రోల్‌బంకు వద్ద ఉన్న సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందించాలని, ఈ సందర్భంగా పెట్రోల్‌బంకు యజమానిని ఆయన ఆదేశించారు.

## అనారోగ్యబాధితుడికి ఆర్థిక సహాయం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీకు చెందిన అల్లం నాగేశ్వరరావు అనే వ్యక్తి క్యాన్సర్ బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న భద్రాద్రి మహిళా మండలి సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ... మానవత్వం కలిగిన దాతలు నాగేశ్వరరావుకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, జీ.అపర్ణ, శిల్పా, మల్లిక, శారద, ధనలక్ష్మి, కళ్యాణి, కుమారి పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం

*గార్ల, నవంబర్21 ప్రభాతవార్త:*

ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కార్మిక జెఏసి ఎస్‌కెఎం నాయకులు జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, సక్రు, జంపాల వెంకన్న అన్నారు. గురువారం స్తానిక సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు రైతుల కార్మికుల, ప్రజల జీవనోపాధిపై దెబ్బతీసే మోది పరిపాలన విధానాలు, ప్రవేటీకరణలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈనెల23న మండల కేంద్రంలో, 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అలవాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి ఈశ్వరలింగం, అజ్మీర వెంకన్న, పోతుల నరసింహరావు, కిరణ్, తదితరులున్నారు.

# సిపి(ఐ)ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామి

### 23 మందితో నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం స్వామి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గుప్త ఫంక్షన్ హాల్‌లో సీతారాం ఏచూరి నగర్ కుంజా కృష్ణకుమారి ప్రాంగణంలో గురువారం జరిగింది. మహాసభలో ముఖ్యఘట్టమైన కమిటీ ఎన్నిక ప్రక్రియలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ సమక్షంలో సిపి(ఐ)ఎం భద్రాచలం పట్టణ 8వ మహాసభ లో 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి వర్గం లో ఎంబీ నర్సారెడ్డి, సున్నం గంగ, బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మిలు నూతన కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

**-పలుతీర్మానాలకు ఆమోదం పలికిన 8వ మహాసభ :** మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సాధించిన విజయాలతో పాటు ఎదుర్కొన్న ఒడిదుడుకులను సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. అందులో ప్రధానంగా పట్టణాన్ని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పునఃనిర్మాణం చేపట్టాలని, పట్టణ అభివృద్ధి కోసం ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులు అవుతున్న వ్యాపారులందరికీ పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించి నష్టపరిహారం అందించాలని, పట్టణ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధిని కేటాయించాలని ఈ మహాసభ తీర్మానించింది. వీటితోపాటు ప్రధానంగా భద్రాచలాని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు జరపాలని, మహాసభలో ఆమోదం పలికిన తీర్మానాల అమలు కోసం పార్టీ నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహించాలని మహాసభకు హాజరైన ప్రధాన నాయకత్వం కమిటీకి స్పష్టం చేసింది.

## దళిత,గిరిజనుల భూములు లాక్కున్న బిఆర్ఎస్

### -సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

*కురవి,నవంబర్21,ప్రభాతవార్త:*




గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో దళిత, గిరిజనుల భూము లను లాక్కొని ఇప్పుడు వారిపై కపటప్రేమ చూపిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం మండలకేంద్రంలో తురక రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులను, గిరిజనులను రోడ్డున పడేసిన చరిత్ర బిఆర్ఎస్‌ది అని ఆరోపించారు. వారు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం ఇప్పుడు ధర్నాలకు దిగుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అదేవిధంగా దేశంలో 100సంవత్సరాలు నిండబోతున్న ఏకైక పార్టీ సిపిఐ అని పార్టీ శతజయంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. అనంతరం 2025పార్టీ సభ్యత్వాన్ని పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లు సుధాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కరణం రాజన్న, బాలకృష్ణ, వెంకన్న, రామ్మూర్తి, రవి, నాగేశ్వర్‌రావు, పాపయ్య, వీరన్న, శ్రీనివాస్, అచ్చమ్మ, రజిత, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

*ప్రభాతవార్త, రేగొండ :*

మండలంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జరిగిన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ హాజరై జెండా ఆవిష్కరించారు. ముదిరాజ్ కుల పెద్దలకు సన్మానం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు ఏదుల శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల విజేందర్, కోశాధికారి గుండ్ల శంకర్, మాజీ ఎంపిటిసి లు సాదు సారంగపాణి, గంట గోపాల్, కుల పెద్ద మనుషులు పరిష శ్రీను, పిట్టల గోవర్ధన్, గంగాధరి సంతోష్, సంఘం సభ్యులు పర్ష సురేష్, తీగల సారంగం, కుక్కల విష్ణు, కుక్కల తిరుపతి, ఈర్ల కుమార్, ఈర్ల అనిల్, పిట్టల రవి, ఏదుల భద్రయ్య, గంట కిషోర్, గంట ధర్మేందర్, పిట్టల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పరుగు పందెం పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 21*



మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ సెల్వాయి జీవితం వికలాంగులకు ఆదర్శ మని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ అన్నారు అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించడం జరిగింది దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి,।దిశిళీ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

